సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 11 జూన్ 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 192
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. పంచమి సా.5.40, ఆశ్లేష రా.12.18, వర్జ్యం మ.12.18 నుంచి 2.02 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.30 వరకు

రేపే చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం

- ముమ్మరంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్న అధికారులు
- గన్నవరం ఐటీ పార్కు దగ్గర 14 ఎకరాల్లో సభ
- భారీ లైవ్ స్క్రీన్లు ఎక్కడి కక్కడ ఏర్పాటు
- వర్షాల నుంచి ఇబ్బందులు లేకుండా అల్యూమినియం రేక్ షెడ్లు
- అన్ని జిల్లాల్లో లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు
- నియోజకవర్గాల వారీగా పాస్‌లు

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతుంది.. ఇక, ఈ నెల 12వ తేదీన ఏపీ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.. ఆయన ప్రమాణస్వీకారోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. గన్నవరం ఐటీ పార్కు దగ్గర 14 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు.. వీఐపీలు పెద్ద సంఖ్యలు తరలిరానున్న నేపథ్యంలో.. ప్రముఖుల కోసం ఐదు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు.. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ కూడా వస్తుండడంతో.. పటిష్ట భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

2 లో

స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలకు బ్రేక్

- కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్‌తో మూడు రోజుల పాటు స్టాక్ మార్కెట్లకు లాభాలు
- నేడు అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో మందగించిన లావాదేవీలు
- స్వల్ప నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

5 లో

గులాబీ బాస్ కీలక నిర్ణయం

- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మార్చే యోచనలో కేసీఆర్
- త్వరలోనే బీఆర్ఎస్ సంస్థాగత మార్పులకు శ్రీకారం

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందిస్తాం

- ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందిస్తాం
- శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మిస్తాం
- అందుకు రూ.2 వేల కోట్లతో పనులు ప్రారంభించాం
- రవీంద్ర భారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

6 లో

6 లో

బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోడీ

- పీఎం కిసాన్ నిధుల విడుదలపై తొలిసంతకం
- 9 కోట్ల 30 లక్షల మంది రైతులకు లబ్ధి

అంతా ఇంతే!

ఈసారైనా రైతుల ఓట్లు ఎక్కువ పడాలి అనా సార్

అమరావతికి పూర్వ వైభవం ఖాయం

2 లో

- యువతకు ఉపాధి కేంద్రంగా మారుస్తామన్న చంద్రబాబు
- అప్పుడే అన్ని వైపులా పిచ్చి మొక్కల తొలగింపు
- అసంపూర్తి నిర్మాణాలు పూర్తిచేయాలని నిర్ణయం

ఏపీ పర్యటనకు ప్రధాని నరేంద్ర మోడీ

- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని రాక
- ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ ఖరారు

ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశాక నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు రానుండటం ఇదే తొలిసారి. జూన్ 12న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబు ప్రమాణం కార్యక్రమానికి ప్రధాని మోదీ విచ్చేయనున్నారు. ఈ నెల 12న విజయవాడ కేసరపల్లి ఐటీ పార్కు వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారం జరగనుంది.

2 లో

కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు

- నరేంద్ర మోడీ - భారత ప్రధాన మంత్రి
- అమిత్ షా - హోమ్ శాఖ మంత్రి
- రాజ్‌నాథ్ సింగ్ - రక్షణ శాఖ మంత్రి
- జయశంకర్ - విదేశాంగ శాఖ మంత్రి
- నిర్మల సీతారామన్ - అర్థిక శాఖ మంత్రి
- నితిన్ గడ్కరీ - రవాణా శాఖ
- జేపీ నడ్డా - ఆరోగ్య శాఖ
- రాజ్‌నాథ్ - రక్షణ శాఖ
- మనోహర్‌లాల్ ఖట్టర్ -గృహ నిర్మాణశాఖ, పట్టణాభివృద్ధి
- శివరాజ్ సింగ్ చౌహాన్ - వ్యవసాయశాఖ
- అశ్వినివైష్ణవ్ - సమాచారశాఖ, రైల్వే శాఖ
- జితన్ రామ్ మాంఝీ - చిన్న, మధ్య తరగతి పరిశ్రమల శాఖ
- అజయ్, హర్ష్ మల్హోత్రా - రవాణాశాఖ సహాయ మంత్రులుగా
- శ్రీపాదనాయక్ - పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి
- సీఆర్ పాటిల్ - జలశక్తి శాఖ
- రామ్మోహన్ నాయుడు - పౌర విమానయాన శాఖ
- కుమారస్వామి - భారీ పరిశ్రమల శాఖ
- గజేంద్ర సింగ్ షెకావత్ - పర్యాటక, సాంస్కృతిక శాఖ
- ధర్మేంద్ర ప్రధాన్ - విద్యాశాఖ
- కిరెన్ రిజిజు - పార్లమెంటరీ వ్యవహారాల శాఖ
- చిరాగ్ పాశ్వాన్ - క్రీడా శాఖ
- సురేష్ గోపి, రావ్ ఇందర్‌జీత్ సింగ్ - (సహాయ మంత్రులు)
- హర్దీప్ సింగ్ పూరి - పెట్రోలియంశాఖ
- శ్రీపాద నాయక్ - విద్యుత్ శాఖ
- మన్‌సుఖ్ మాండవీయ - కార్మికశాఖ, క్రీడలు
- శోభా కరంద్లాజే - చిన్న, మధ్యతరహా సహాయ మంత్రి
- జితిన్ రామ్ మాంజీ - చిన్న, మధ్యతరహా శాఖ
- సురేష్ గోపి - టూరిజం శాఖ
- పీయూష్ గోయల్ - వాణిజ్యం
- గిరిరాజ్ సింగ్ - జౌళిశాఖ
- మాండవియా - కార్మిక శాఖ
- శర్బానంద సోనోవాల్ - షిప్పింగ్
- రవనీత్ బిట్టు - మైనార్టీ వ్యవహారాల సహాయమంత్రి
- కిషన్ రెడ్డి - బొగ్గు, గనుల శాఖ
- బండి సంజయ్ - హోంశాఖ సహాయమంత్రి
- శ్రీనివాసవర్మ - ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి
- రాజీవ్ రంజన్ సింగ్ - పంచాయతీ, ఫిషరిష్
- పెమ్మసాని చంద్రశేఖర్ - గ్రామీణాభివృద్ధి, ప్రహ్లాద జోషి - రెన్యూవబుల్ ఎనర్జీ
- అన్నపూర్ణ దేవి - మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి
- వీరేంద్ర కుమార్ - సామాజిక న్యాయం, సాధికారత శాఖ
- భూపతిరాజు శ్రీనివాస వర్మ - ఉక్కు, భారీ పరిశ్రమల

సహాయ మంత్రులు (ఇండిపెండెంట్ ఛార్జి)

- రావ్ ఇంద్రజిత్ సింగ్ - సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
- డాక్టర్ జితేంద్ర సింగ్ - అంతరిక్ష శాఖలో రాష్ట్ర మంత్రి
- అర్జున్ రామ్ మేఘవాల్ - పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి
- జాదవ్ ప్రతాప్రావు గణపతిరావు - ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి
- జయంత్ చౌదరి - విద్యా మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ యొక్క రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత)

వీళ్లు కస్టోడియల్ టార్చర్ చేస్తున్నారు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన రఘురామ
- పోలీస్ కస్టడీలో హత్యాయత్నం చేశారని ఫిర్యాదు
- పలువురు అధికారులను బాధ్యులుగా లెక్క తేల్చిన మాజీ ఎంపీ

గుంటూరు: జగన్ ప్రభుత్వంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు గుంటూరు ఎస్పీ తుషార్ డూడీకి ఫిర్యాదు చేశారు. పోలీస్ కస్టడీలో హత్యాయత్నం చేశారంటూ పలువురు అధికారులను బాధ్యులుగా ఫిర్యాదులో చేర్చారు. ్రా మాజీ చీఫ్ సునీల్ కుమార్, ఐపిఎస్ సీతారామాంజనేయులు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అప్పటి ్రా అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు లాఠీలతో కొట్టి తీవ్రంగా గాయపడితే.. కోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చారంటూ గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి పేరునూ ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శిస్తే చంపేస్తానని ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ బెదిరించారంటూ ఎస్పీకి ఫిర్యాదులో వివరించారు.

రేపే చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం

- ముమ్మరంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్న అధికారులు
- గన్నవరం ఐటీ పార్కు దగ్గర 14 ఎకరాల్లో సభ
- భారీ లైవ్ స్క్రీన్లు ఎక్కడి కక్కడ ఏర్పాటు
- వర్షాల నుంచి ఇబ్బందులు లేకుండా అల్యూమినియం రేక్ షెడ్లు
- అన్ని జిల్లాల్లో లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు
- నియోజకవర్గాల వారీగా పాస్‌లు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతుంది.. ఇక, ఈ నెల 12వ తేదీన ఏపీ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.. ఆయన ప్రమాణస్వీకారోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. గన్నవరం ఐటీ పార్కు దగ్గర 14 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు.. వీఐపీలు పెద్ద సంఖ్యలు తరలిరానున్న నేపథ్యంలో.. ప్రముఖుల కోసం ఐదు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు.. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ కూడా వస్తుండడంతో.. పటిష్ట భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ ప్రధాన గేటు నుంచి 800 మీటర్ల దూరంలో ఉన్న సభా వేదిక దగ్గర ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు నేరుగా చేరుకునేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక, 65 ఎకరాల్లో ఐదు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈ నెల 12న ఉదయం 11.27 నిమిషాలకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. ఈ కార్యక్రమానికి రెండు లక్షల మందికి సరిపోయే విధంగా ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వ యంత్రాంగం.. వర్షం వచ్చినా తట్టుకునే విధంగా అల్యూనినియం షెడ్లు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. 2.5 ఎకరాల్లో ప్రధాన వేదిక, వీఐపీ గ్యాలరీ ఏర్పాటు చేస్తుండగా.. మిగిలిన 11.5 ఎకరాల్లో నేతలు, ప్రజల కోసం గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు.. మరోవైపు భారీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు.. విమానాశ్రయం ప్రధాన గేటు నుంచి 800 మీటర్ల దూరంలో ఉన్న సభా వేదిక దగ్గరకు ప్రధాని ఇతర కేంద్ర మంత్రులు నేరుగా చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం.. ప్రముఖుల భద్రత, వేదిక, వసతుల కల్పన, బారికేడ్ల ఏర్పాటు, పారిశుధ్యం వంటి పనులను పర్యవేక్షిస్తున్నారు ఉన్నతాధికారులు.. మరోవైపు.. వైద్య శిబిరాలు, మజ్జిగ ప్యాకెట్లు, తాగు నీరు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.. చంద్రబాబు నివాసం ఉండవల్లి దగ్గర నుంచి ప్రమాణ స్వీకారం జరిగే గన్నవరం వరకు 22 కిలోమీటర్ల పరిధిలో పటిష్ట బందోబస్తు పెట్టనున్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న కారణంగా ఇప్పటికే నగరానికి చేరుకున్న ఎస్పీజీ బ్యూఎందం.. స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని బందోబస్తులో మునిగిపోయారు.. ప్రధాని వాహన శ్రేణికి ట్రయల్ రన్ కూడా నిర్వహించారు అధికారులు.

రాష్ట్ర సమన్వయ అధికారి పిఎస్ ప్రద్యుమ్న సమీక్ష

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం ఏర్పాట్లు 11వ తేదీ సాయంత్రం లోగా పూర్తి కావాలని రాష్ట్ర రవాణా రహదారులు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమ రాష్ట్ర సమన్వయ అధికారి పిఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. సోమవారం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్కు మేధ టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రధాన వేదిక వద్ద అధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లు, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర ఉన్నతాధికారులు వీర పాండ్యన్, రాష్ట్ర హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, రాష్ట్ర పోలీస్ అధికారులు, వివిధ జిల్లాల నుండి విధుల నిర్వహణకై విచ్చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, తదితరులతో కలిసి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ తోపాటు పలువురు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారు. ఇందుకోసం ప్రధాన సభ వద్ద ప్రధాన వేదిక, బారికేడింగ్, గ్యాలరీల ఏర్పాటు, పారిశుధ్యము ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు వసతి, డ్యూటీ పాసులు జారీ,అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడంతోపాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే అతిథులకు, ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, ప్రజలకు, మీడియా వారికి పాస్ లు జారి చేయాలని,అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన వేదిక పుష్పాలంకరణ పక్కాగా నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన లేఅవుట్, గంగరాజు, విమానాశ్రయము, వెటర్నరీ కళాశాల,మేధా టవర్సు, పెట్రోల్ బంకు వద్ద గల పార్కింగ్ ప్రదేశాల నుండి ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గన్నవరం విమానాశ్రయం నుండి ప్రధాన సభ వేదిక వద్దకు రాకపోకలు, గవర్నర్ రాకపోకల కాన్వాయ్కి ఎలాంటి అడ్డంకులు లేకుండా పకడ్బందీగా ప్రణాళికా బద్ధంగా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక తో పాటు వివిధ ప్రయాణించే మార్గాలు పార్కింగ్ ప్రదేశాలు అన్నిచోట్ల సీసీటీవీ ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ లింక్ ద్వారా అన్ని జిల్లాలలో ప్రజలు వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన గన్నవరం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.

ఈ సమావేశంలో కృష్ణా జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌కు కీలక శాఖలు!

అమరావతి.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు జూన్ 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పుపై టీడీపీ అధినేత కసరత్తు చేస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు కేటాయించాలనే దానిపై చంద్రబాబు సోమవారం సుధీర్ఘమైన కసరత్తు చేశారు. ఢిల్లీ పర్యటన పూర్తి చేసుకుని రాష్ట్రానికి తిరిగి చేరుకున్న చంద్రబాబు నాయుణ్ని.. సోమవారం పలవురు నేతలు కలిశారు. మంత్రిపదవులు ఆశిస్తున్న నేతలు ఆయన ఇంటివద్దకు క్యూ కట్టారు. దీంతో ఏ పార్టీకి ఎన్ని మంత్రిపదవులు ఇవ్వాలనే దానిపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేరటం ఖాయంగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ డివ్యూటీ సీఎం పదవి స్వీకరించేందుకు అంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయి. ఓ జాతీయ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ ఈ విషయాన్ని చూచాయగా తెలిపారు. ఇక డివ్యూటీ సీఎం హోదాతో పాటుగా పవన్ కళ్యాణ్‌కు హోం, గ్రామీణాభివృద్ధి శాఖలు కేటాయిస్తారని టాక్ వినిపిస్తోంది. అలాగే నారా లోకేష్‌కు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖలు కేటాయిస్తారని సమాచారం. ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ, జనసేన పార్టీలు పలు హామీలు ఇచ్చాయి. ప్రభుత్వం కొలువుదీరనుండటంతో హామీల అమలు కీలకంగా మారనుంది. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లకు ఈ మంత్రిపదవులు ఇస్తారని సమాచారం. అలాగే కూటమిలోని మూడు పార్టీల మధ్య సమన్వయం కూడా ముఖ్యం కానుంది. దీంతో వీరిద్దరికీ ఈ కీలకశాఖలు అప్పగిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి.. గ్రామీణాభివృద్ధి శాఖలో కీలకం కానుంది. దీంతో ఈ శాఖను గతంలో పర్యవేక్షించిన నారాయణకు అప్పగించవచ్చనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు మంత్రివర్గంలో జనసేన, బీజేపీ మంత్రుల సంఖ్యపైనా కూడా చంద్రబాబు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. జనసేనకు నాలుగు మంత్రిపదవులు దక్కనున్నట్లు సమాచారం. బీజేపీకి రెండు మంత్రి పదవులు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. వీటిపైన త్వరలోనే స్పష్టత రానుంది.

ఏపీ పర్యటనకు ప్రధాని నరేంద్ర మోడీ

- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని రాక
- ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ ఖరారు

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశాక నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు రానుండటం ఇదే తొలిసారి. జూన్ 12న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబు ప్రమాణం కార్యక్రమానికి ప్రధాని మోదీ విచ్చేయనున్నారు. ఈ నెల 12న విజయవాడ కేసరపల్లి ఐటీ పార్కు వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని నరేంద్ మోదీ బుధవారం ఉదయం 8.20 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్నారు. ఉదయం 10.40 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు మోదీ చేరుకుంటారు. ఎయిర్ పోర్ట్ నుంచి చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణానికి 11 గంటల వరకు చేరుకుంటారని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఏపీ సీఎం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఒడిశాలోని భువనేశ్వర్ పర్యటనకు ప్రధాని మోదీ బయల్దేరి వెళ్లనున్నారని సమాచారం.

ముద్రగడా! మా కులంలోకి రావొద్దు

విజయవాడ : కాపు ఉద్యమ నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ ముద్రగడ పద్మనాభం పేరు మార్పు వ్యవహారాన్ని కొందరు రెడ్డీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.. అనపర్తి మండలం కొప్పవరం మాజీ సర్పంచ్ కర్రి వెంకట రామారెడ్డి దీనిపై ఓ లేఖ విడుదల చేయడం హాట్ టాపిక్‌గా మారింది.. లేఖ విడుదల చేయడంతో పాటు.. ఓ వీడియోను కూడా సోషల్ మీడియాలో వదిలారు కర్రి వెంకట రామారెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముద్రగడ బలపర్చిన పార్టీ ఘోర పరాజయం పొందినందుకు రెడ్డి కులంలో కలవాలని గెజిట్ పబ్లికేషన్ కొరకు అన్నీ సిద్ధం చేసుకున్నట్టు ఓ ప్రకటన నాలుగు రోజుల క్రితం వెలవడింది.. అయితే, వారిని నేను కొన్ని వివరాలు కోరుతున్నాను.. అయ్యా పద్మాభం మీరు రెడ్డి కులంలో చేరటానికి మా రెడ్లు ఎవరైనా అనుమతి ఇచ్చారా? మా రెడ్డి కులంలోనే ఎందుకు చేరాలనుకుంటున్నారు..? మా రెడ్ల పరువు తీయడానికి మీరు చేరాలనుకుంటున్నారా? అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు..మరోవైపు ఆంధ్రా రెడ్డి సంఘం సభ్యలకు కూడా ఓ విజ్ఞప్తి చేశారు వెంకట రామారెడ్డి.. ముద్రగడ పద్మనాభం రెడ్లలో చేరాలని ప్రకటించి నాలుగు రోజులు అయినా మీరు ఎందుకు మాట్లాడటం లేదు ? అని నిలదీశారు. గౌరవంగా బ్రతికే రెడ్లు.. నైతిక విలువలు లేకుండా మాట్లాడే వ్యక్తులు మన రెడ్లలో చేరాలనుకుంటే.. వారిని చేర్చుకోవాల్సిన అవసరం మనకు ఏంటి? అని మండిపడ్డారు. ఇటువంటి వ్యక్తులను మన రెడ్లకు దూరంగా ఉంచవలసిన అవసరం సంఘం సభ్యులుగా మీకు ఉంది.. ఇప్పటికైనా సంఘం సభ్యులు ఒక ప్రకటన ద్వారా ఇటువంటి వ్యక్తులను మా రెడ్లలో చేర్చుకోవటం లేదని ప్రకటించాలని కోరారు.. ఏదైమైనా ముద్రగడ పద్మానభం రెడ్లలో చేరటాన్ని ఒక గ్రామ మాజీ సర్పించ్‌గా, రెడ్డిగా నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు పేర్కొన్నారు.

పీఎంఏవై కింద మరో
3 కోట్ల ఇళ్ల నిర్మాణం

న్యూఢిల్లీ : పీఎంఏవై కింద మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం.. మోదీ తొలి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కొత్త ప్రభుత్వం (3.0) తొలి క్యాబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన () కింద పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి సాయం అందించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి మంత్రివర్గం సమావేశం 7 లోక్‌కల్యాణ్ మార్గ్ లోని ప్రధానమంత్రి నివాసంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగింది. మోదీ మంత్రివర్గ సహచరులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, జ్యోతిరాదిత్య సింధియా, మనోహర్ లాల్ ఖట్టార్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, గిరిరాజ్ సింగ్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఉత్సవాలను
మళ్లీ పునః ప్రారంభిస్తాం

హిందుపురం ... వరుసగా మూడోసారి గెలిచి హిందూపురంలో హ్యాట్రిక్ కొట్టిన బాలయ్య.. ఈ రోజు శ్రీ సత్యసాయి జిల్లాలోని తన నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడోసారి ముచ్చటగా గెలిపించినందుకు హిందూపురం ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఇక, గత ప్రభుత్వ హయాంలో రోడ్లు దెబ్బతింటే గోతులు పడినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని విమర్శించారు.. రవాణా వ్యవస్థ బాగుంటేనే దేశం బాగుపడుతుందని గతంలో స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చెప్పి చేసి చూపించారని గుర్తు చేశారు.. ఇక, ఏ ఉద్యమం చేసిన ప్రజల్లోంచి స్పందన రావాలి.. మేం చేసిన ఉద్యమానికి ప్రజలు తోడయ్యారని తెలిపారు.. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు.. ఎదురు తిరిగిన వారి పైన ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం.. హత్యలు చేయడం, మానసికంగా శోభకు గురి చేయటం చేశారని ఆరోపించారు. ప్రజల నుంచి స్పందన నిశ్శబ్ద సునామీ లాగా వచ్చింది.. రాష్ట్రం నలుమూలల నుంచి అలలు ఎగిరినట్టు ప్రజలు భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించారు.. నాకు హ్యాట్రిక్ విజయాన్ని అందించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో టీడీపీ కూటమిని గెలిపించారు. మూడోసారి ముచ్చటగా గెలిపించినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు.. ఇక, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం అన్నారు నందమూరి బాలకృష్ణ.

తెలుగు కేంద్ర మంత్రులకు కీలక బాధ్యతలు

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గంలోని తెలుగు మంత్రులకు శాఖలు కేటాయించారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. కేబినెట్ ర్యాంక్‌లో ఉన్న టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడుకు పౌరవిమానయాన శాఖ కేటాయించారు. గతంలో ఎన్డీఏ 1 హయాంలో కూడా టీడీపీ కేంద్రంలో భాగస్వామిగా ఉంది.అప్పట్లో కూడా కేబినెట్ మంత్రిగా టీడీపీ తరవున అశోక్ గజపతిరాజు వ్యవహరించారు. ఇప్పుడు అదే శాఖను రామ్మోహన్ నాయుడుకు కేటాయించారు. బోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని భావిస్తున్నారు. తెలంగాణ నుంచి కేబినెట్ ర్యాంక్ దక్కించుకున్న సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డికి బోగ్గు, గనుల శాఖను కేటాయించారు. గతంలో కిషన్ రెడ్డి టూరిజం, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల వ్యవహారాల మంత్రిత్వ శాఖను చూశారు. గత ప్రభుత్వంలో బొగ్గు శాఖను చూసిన ప్రహ్లాద్ జోషి స్థానంలో ఈ సారి కిషన్ రెడ్డికి చోటు కల్పించారు. ఇక తెలంగాణ బీజేపీ కీలక నేత బండి సంజయ్ కు సహాయ మంత్రి లభించింది. ఆయనకు హోంశాఖకు సహాయ మంత్రిగా వ్యవహరిస్తారు. ఈ శాఖకు కేబినెట్ మంత్రిగా అమిత్ షా ఉన్నారు. కిషన్ రెడ్డికి కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ రాక ముందు.. సహాయ మంత్రిగా హోంశాఖకే పని చేశారు.

ఏపీకి చెందిన గుంటూరు ఎంపీకి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖకు సహాయ మంత్రిత్వ శాఖను కేటాయించారు. ఇక నర్సాపురం ఎంపీ, సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు కూడా కీలక శాఖలు లభించాయి. భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖలకు ఆయన సహాయ మంత్రిగా వ్యవహరిస్తారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీకి వచ్చిన హైప్‌ను బట్టి చూస్తే.. అనుకున్న విధంగా కీలక శాఖలు రాలేదని అనుకోవచ్చు. కింగ్ మేకర్ గా టీడీపీని జాతీయ రాజకీయ నేతల అభివర్ణించారు. అయితే కేబినెట్ లో ఆ స్థాయిలో ప్రాధాన్యం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. పది కేంద్ర మంత్రి పదవులు, స్పీకర్ పోస్టును టీడీపీ అడిగిందని ప్రచారం జరిగింది. చివరికి ఒక్క కేబినెట్, ఒక్క సహాయ మంత్రి పదవితో సరిపెట్టారు. వారి శాఖలు కూడా ఏపీకి అంతగా ఉపయోగపడేవి కావు. కనీసం రామ్ మోహన్ నాయుడికి పట్టణాభివృద్ధి శాఖను ఇచ్చినా ఏపీ కి రాజధాని నిర్మించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అనుకున్నారు. కానీ గతంలో అశోక్ గజపతిరాజుకు ఇచ్చిన పౌర విమానయానమే ఇచ్చారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న బోగాపురం ఎయిర్ పోర్టును వేగంగా పూర్తి చేసుకునే అవకాశం మాత్రం లభిస్తుంది. అయితే కిషన్ రెడ్డికి మాత్రం బొగ్గు, గనులు వంటి కీలకమైన శాఖను కేటాయించారు. తెలంగాణలో బొగ్గు గనులు ఎక్కువగా ఉన్నాయి. సింగరేణి కూడా ఉంది. అందుకే కిషన్ రెడ్డికి మంచి ప్రాధాన్యం లభించిందని అంచనా వేస్తున్నారు. ఇక సహాయ మంత్రులకు కేటాయించిన శాఖలు కీలకమైనవే కానీ... వారికి ఉండే అధికారాలు పరిమితమని భావిస్తున్నారు. గుంటూరు ఎంపీ పెమ్మసాని మెడికల్ రంగంలో నివుణుడు. ఆయనకు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పదవి కేటాయిస్తారేమో అనుకున్నారు. కానీ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖను కేటాయించారు

బాబు ప్రమాణస్వీకారోత్సవానికి
జగన్ సర్కార్ బాధితులకు ఆహ్వానం



అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులతో పాటు వైకాపా ప్రభుత్వం చేతిలో నానా రకాలుగా వేధింపులకు గురైన బాధితులను సైతం కొత్త ప్రభుత్వం ఆహ్వానించింది. జగన్ ప్రభుత్వ బాధితుల కోసం ప్రత్యేక గ్యాలరీని సైతం ఏర్పాటు చేశారు. ఆహ్వానం అందినవారిలో అబ్దుల్ సలాం, డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం సహా మొత్తం 104 కుటుంబాలు ఉన్నాయి.

సిట్ తుది నివేదికలో నిర్ఘాంతపోయే విషయాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల రోజు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం దర్యాప్తు కోసం సిట్ ను ఏర్పాటు చేసింది. అయితే తాజాగా ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ సిట్ తుది నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు. తుది నివేదికలో నిర్ఘాంతపోయే కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో హింసకు సంబంధించి సిట్ బృం ఎందం కీలక అంశాలు గుర్తించింది. పోలింగ్ రోజు తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల బైక్ ర్యాలీలకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ఇరువర్గాల అనుచరులు పెద్దసంఖ్యలో పాల్గొనడంతో పెద్దఎత్తున హింస చెలరేగింది. ఇది సెక్షన్ 144కు విఘాతం కలిగించడమే అని సిట్ రిపోర్టులో పేర్కొంది. తిరుపతి, పల్నాడు జిల్లాల్లో రాజకీయ నాయకుల వాహనాలు, ఆస్తులతోపాటు సామాన్యుల ఆస్తులూ విధ్వంసానికి గురయ్యాయి. పోలీసు వాహనాలను సైతం అల్లరి మూకలు దగ్ధం చేశారు. తద్వారా ప్రజల్లో భయం, అభద్రతా భావం కలిగించే ప్రయత్నం జరిగిందని సిట్ తెలిపింది. పల్నాడు జిల్లాలో కేసులు నమోదు నుంచి విచారణ వరకూ పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదని, నిందితులను సరిగా ప్రశ్నించకపోవడం, వారిపై నమోదు చేయాల్సిన సెక్షన్‌లు సరిగా పెట్టకపోవడం హింస కొనసాగింపునకు కారణమైదని తెలిపింది. ఈ కేసుల్లో చాలావరకూ నిందితులను అగంతకులుగా చూపారని, తెలిసిన వారినీ నేటి వరకు అరెస్టు చేయలేదని రిపోర్టులో వెల్లడించింది.

మంత్రివర్గ కూర్పుపై బాబు దృష్టి

● పవన్‌కు ముఖ్య పదవి కేటాయించే అవకాశం? ● దీనితో పాటు సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించే చాన్స్ ● అయితే ఉపముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు ● 12న సిఎం సహా మంత్రుల ప్రమాణ స్వీకారం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు దృష్టిపెట్టనున్నారు. భారీ మెజారిటీతో గెలిచిన కూటమి సభ్యులతో కలిసి పూర్తిస్థాయిలో మంత్రివర్గం ఉండేలా కసరత్తు చేయనున్నట్లు తెలుస్తోంది. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ఎక్కువగా స్థానాలను కైవసం చేసుకుంది. మూడు పార్టీలు కలిసి మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 164 సీట్లను కైవసం చేసుకుంది. ఈ నెల 12న ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నెల 11న టీడీపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. టీడీఎల్పీ భేటీ అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో కూటమి ఎమ్మెల్యేలు చంద్రబాబును తమ నాయకుడిగా ఎన్నుకుంటారు. జనసేనకు 21, బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో, జనసేన, బీజేపీలకు ఎన్ని మంత్రి పదవులు దక్కుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా, పవన్ కల్యాణ్ మంత్రి పదవిని తీసుకుంటారా? ఒకవేళ తీసుకుంటే ఏ శాఖను ఎంచుకుంటారు? అనేది అత్యంత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, పూర్తి స్థాయి క్యాబినెట్ తో పరిపాలన ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ముఖ్యమంత్రితో కలిపి 26 మందితో క్యాబినెట్ ప్రకటించే అవకాశాలున్నాయి. ఏపీ క్యాబినెట్ కూర్పుపై ఎన్డీయే పెద్దలు చంద్రబాబుకు స్వేచ్ఛ ఇచ్చినట్టు తెలుస్తోంది.

నిన్నటివరకు ఢిల్లీ ముఖ్యనేతలతో బిజీబిజీగా గడిపిన చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. మధ్యాహ్నం ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు మంత్రివర్గంపై కసరత్తు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌తో పాటు బీజేపీ నేతలతోనూ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్‌కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు మరో కీలక మంత్రి పదవి అప్పజెప్పే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఆయన సినిమా పరిశ్రమకు చెందిన వ్యక్తి కావడంతో ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషిచేసేందుకు సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించనున్నట్లు కూడా ఓ వర్గం నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి సతీసమేతంగా హాజరైన సంగతి తెలిసిందే. ఆ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పవన్‌తో మాట్లాడేందుకు పోటీపడ్డారు. జాతీయ మీడియా పవన్‌ను పదవులపై ప్రశ్నించగా.. ఆయన ఏదో చెప్పారు. స్పష్టంగా వినిపించలేదు. కానీ ఆయన ఉపముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నట్లు జాతీయ మీడియా వర్గాలు తెలిపాయి. ఏదేమైనా కూటమి సభ్యులు భారీగా గెలుపొందడంతో కేబినెట్ కూర్పు కత్తిమీద సాములా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఎవరికి ఏశాఖలు వరిస్తాయో తెలియాలంటే చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసేవరకు వేచి చూడాల్సిందే.

అమరావతికి పూర్వ వైభవం ఖాయం

● యువతకు ఉపాధి కేంద్రంగా మారుస్తామన్న చంద్రబాబు ● అప్పుడే అన్ని వైపులా పిచ్చి మొక్కల తొలగింపు ● అసంపూర్తి నిర్మాణాలు పూర్తిచేయాలని నిర్ణయం ● ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇక్కడే ఆవాసాల ఏర్పాట్లు ● రెండు, మూడేళ్లలో మొత్తం నిర్మాణాలు పూర్తవుతాయని అంచనా ● సంతోషంలో ఉక్కిరిబిక్కిరవుతున్న రాజధాని రైతులు

అమరావతి : ఎన్నికల్లో టీడీపీ గెలిచిన వెంటనే అమరావతికి పూర్వ వైభవం వస్తోంది. గత ప్రభుత్వం విశాఖ రాజధానిగా ప్రకటించి అభివృద్ధి పనులు చేపట్టిన ప్రజలు వాటిని తిరస్కరించారు. అమరావతి వైపే అందరు మొగ్గు చూపారు ఎన్నికల్లో గెలుస్తే అమరావతినే ఏకైక రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. రాష్ట్ర యువతకు ఉపాధి కేంద్రంగా మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఇచ్చిన ఆ మాట మేరకు పనులు కూడా ప్రారంభమయ్యాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయక ముందే అమరావతి ప్రాంతంలో ఐదేళ్లుగా పెరిగిన పిచ్చి మొక్కల్ని తీసేయడం ప్రారంభించారు. దాదావుగా వంద జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్ ప్రారంభమయింది. వంద పొక్లయిన్‌లు, వందల మంది కార్మికులు, రాత్ర పగలు సాగుతున్న పనులు. ఇప్పుడు అమరావతికి పునర్వైభవం వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం రావడంతో రాజధాని అమరావతి కళకళలాడుతోంది. ఐదేళ్లుగా పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రెండు రోజుల్లో కొలువు దీరనుంది. ఈ లోపు అక్కడ ఉన్న పరిస్థితిపై నివేదిక ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మూడు రాజధానులతో అమరావతి ప్రాంతాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దీంతో కంప చెట్లు పేరుకుపోయాయి. ఆ ప్రాంతమంతా అడవిని తలపించింది. ఇప్పుడు ప్రభుతవం మారడంతో అక్కడ మళ్లీ యాక్టివిటీస్ మొదలయ్యాయి. సీఎస్‌గా నీరబ్‌కుమార్ పగ్గాలు చెపట్టిన తర్వాత అమరావతిలో పనులు ప్రారంభమయ్యాయి. మూడు నాలుగు రోజుల నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు. దీని కోసం దాదావు వంద పొక్లెయిన్లను ఏర్పాటు చేశారు. 25 ప్రాంతాల్లో వందకుపైగా కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం నాటికి అమరావతిలో పనులు పూర్తి చేయాలన్న సంకల్పంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ పనులను నీరబ్ కుమార్ స్వయంగా ఆదివారం పరిశీలించారు. అమరావతిలో పనులు జరుగుతున్న ప్రాంతంలో పర్యటించిన సీఎస్ నీరబ్ కుమార్... అక్కడ అధికారులతో మాట్లాడారు. సుమారు రెండు మూడు గంటలు ఆ ప్రాంతంలో గడిపిన ఆయన.. జరుగుతున్న పనులు పరిశీలించారు. రోడ్లను కూడా పరిశీలించారు. రాజధాని కోసం శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని కూడా చూశారు. అక్కడి నుంచి మొదలైన ఆయన పర్యటన సీఆర్‌డీఏ ఆఫీస్, తర్వాత వివిధ అధికారిక భవనాలను కూడా గమనించారు. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

చాలా రోజుల తర్వాత ఉన్నతాధికారులు తమ ప్రాంతానికి రావడంపై రాజధాని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నీరబ్‌కుమార్‌ను సన్మానించారు అదే టైంలో సీఆర్డీఏ కమిషనర్‌గా ఉన్న వివేక్ యాదవ్ పని తీరుపై ఫిర్యాదు చేశారు. సమస్యల గురించి ఎన్నిసార్లు చెప్పుకున్న పట్టించుకోవడం లేదని కలిసేందుకు కూడా సరిగా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని వాపోయారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నీరబ్ కుమార్... చంద్రబాబు ఆదేశాలతో అమరావతిలో పనులు చేపట్టామన్నారు. మొదటి దశలో పిచ్చిమొక్కులు తొలగిస్తున్నామని తర్వాత సమీక్షించి అక్కడ పనులు వురోగతిపై నివేదిక ఇస్తామన్నారు. అమరావతి ప్రాంతంలో జరిగిన చోరీలపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల కౌలు అంశంపై కూడా త్వరగానే గుడ్ న్యూస్ చెబుతామన్నారు. గతంలో అమరావతి నిర్మాణం పీక్స్ లో ఉన్నప్పుడు టీడీపీ ఓడిపోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. మొదటి విడతలో అమరావతిని ఖరారు చేసి.. భూ సమీకరణ చేసి.. ఎన్జీటీలో పిటిషన్లను అధిగమించి పనులు ప్రారంభించే సరికి చాలా కాలం గడిచిపోయింది. ఈ సారి ఎలాంటి సమస్యలు లేవు. ఆల్రెడీ పడిన వునాదుల మీద నిర్మాణాలు చేయడమే మిగిలింది. అందుకే రెండు, మూడేళ్లలో మొత్తం నిర్మాణాలు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

పలు ప్రైవేటు సంస్థలు, కేంద్ర సంస్థలకు కూడా పెద్ద ఎత్తున స్థలాలు కేటాయించారు. వారంతా.. వీలైనంత త్వరగా నిర్మాణాలు చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా స్పష్టమైన మద్దతు ఉండే అవకాశం ఉండటంతో రెండు, మూడేళ్లలో అమరావతికి ఓ రూపు వస్తుందని.. అభివృద్ధికి ఎటువంటి లోటు ఉండదన్న ఓ నమ్మకం బలపడుతోంది. మరోవైపు 12న ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబుకు అమరావతిపై సమగ్రమైన నివేదిక ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న కట్టడాల పటిష్టతపై ఆరా తీయనున్నారు. దీని కోసం ఓ కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం అందుతోంది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇచ్చేలా చేసి రాజధాని పనులు త్వరితగతిన చేపట్టాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు వేసిన రహదారులు పూర్తిగా పాడైపోయాయి. విద్యుత్ దీపాలు వెలగడం లేదు. వాటిని పునరుద్ధరించారు. రహదారులను కూడా మరోసారి సరిచేయాలి. వీటన్నింటికి చాలా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. రాత్ర పగలు పనులు చేపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో రాజధాని ప్రాంతంలో జనాల రాకపోకలు కనిపిస్తున్నాయి. దీనితో రైతులు కూడా తమ భూములుకు మంచి వాల్యూ ఉంటుంది అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీలో బ్రాండెడ్ చీర్స్ షురూ

● నాన్ బ్రాండెడ్ లిక్కర్‌కు బ్రేక్ ● గోడౌన్లకి తరలి వచ్చిన కింగ్ ఫిషర్ బీర్లు ● గుర్తింపు లేని రకరకాల మద్యానికి చెక్ ● లిక్కర్ స్కామ్‌లో ప్రధాన పాత్ర పోషించిన వారిపై విచారణ ● ఇప్పటికే వాసుదేవరెడ్డితో సహా ముగ్గురు అధికారుల ఇళ్లపై సిఐడి దాడులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఎప్పుడు కొత్త ప్రభుత్వం వస్తుందాని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు మందుబాబులు. గడిచిన ఐదేళ్లుగా బ్రాండెడ్ లిక్కర్ ఏపీలో దొరకని పరిస్థితి. టీడీపీ సర్కార్ రావడంతో దేశంలోని పావులర్ బ్రాండ్స్ అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నాన్ బ్రాండెడ్ లిక్కర్ శకానికి తెరపడింది. ఐదేళ్లుపాటు బూమ్ బూమ్ అంటూ రకరకాల నాన్ బ్రాండెడ్ లిక్కర్ ఏపీ అంతటా అమ్మకాలు సాగాయి. ప్రభుత్వం మారింది.. నాన్ బ్రాండెడ్ లిక్కర్‌ను తొలగించి బ్రాండెడ్ లిక్కర్‌ను తీసుకురావాలనే ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పేరు పొందిన కింగ్ ఫిషర్ బీర్లను కంటెయినర్లలో తీసుకొచ్చి గొడౌన్లలో నిల్వ చేస్తున్నారు. దీనికి సంబంధించి వీడియోను టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ట్వీట్ చేశారు. ఏపీకి కింగ్ ఫిషర్ తిరిగి వచ్చేసింది చీర్స్ అంటూ ప్రస్తావించారు. వైసీపీ అధికారంలోకి రాగానే బ్రాండెడ్ మద్యం అమ్మకాలను నిలిపివేసింది. గుర్తింపు లేని రకరకాల మద్యాన్ని ప్రభుత్వ దుకాణాల ద్వారా విక్రయించింది. ఇది పెద్ద స్కాం అంటూ తొలి నుంచి టీడీపీ ఆరోపిస్తోంది. ప్రస్తుతం లిక్కర్ స్కామ్‌లో ప్రధాన పాత్ర పోషించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ బెవరేజేస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవ్రెడ్డి కార్యాలయం ఇళ్లో సీఐడీ అధికారులు సోదాలు కంటిన్యూ చేస్తోంది. ఆయనతోపాటు అందులో కీలకంగా మారిన మరో ముగ్గురు వ్యక్తుల ఇళ్లు, ఆఫీసులపై సోదాలు కంటిన్యూ చేస్తోంది. కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. కంప్యూటర్లకు సంబంధించిన హార్డ్ డిస్కులను సీజ్ చేసింది. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఏపీ సీఐడీ దర్యాప్తు మొదలుపెట్టింది. రేపోమాపో మాజీ ఎండీని అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి.

మరోవైపు వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీపై చర్చ జరుగుతోంది. అధికారంలోకి రాగానే మద్యం పాలసీని రద్దు చేసింది. దాన్ని రద్దు చేయాలని టీడీపీ సర్కార్ ఆలోచన చేస్తోంది. డిస్టలరీస్ లైసెన్సులను రద్దు చేసి కొత్త పాలసీని తీసుకొస్తారని అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదావు 3500 మద్యం షావులకు టెండర్ విధానం ద్వారా కేటాయింపులు చేయాలని ప్లాన్ చేస్తోంది. డిపాజిట్ సొమ్ము తిరిగి ఇవ్వకుండా రూరల్, అర్బన్ ఏరియాలుగా విభజన చేయనుంది. గ్రామీణ ప్రాంతాల్లో 45 వేలు, అర్బన్ ఏరియాలో 55 వేలు డిపాజిట్ నిర్ణయించే విధంగా కసరత్తు చేస్తోందని సమాచారం.

నేడు కూటమి ఎమ్మెల్యేల సమావేశం

● ఎల్పీ నేత ఎంపికకు అవకాశం ● మంత్రి వర్గ కూర్పుపై ప్రకటనకు చాన్స్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కేవలం ఒక్క రోజు మాత్రమే ఉండడంతో గెలిచిన ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఈసారి మంత్రి పదవి ఎవరిని వరించబోతోందన్న చర్చ జోరుగా సాగుతోంది. సోమవారం సాయంత్రం మోదీ కేబినెట్‌లోని శాఖలు కొలిక్కి రానుంది. ఎవరికి ఏయే శాఖలు ఇస్తారనేది తెలియనుంది. ఆయా శాఖలను పరిశీలించిన తర్వాత చంద్రబాబు తన కేబినెట్‌పై ఫోకస్ పెట్టనున్నారు. ఇందులోభాగంగా కూటమి ఎమ్మెల్యేలు మంగళవారం విజయవాడలోని కన్వెన్షన్ హాలులో సమావేశం కానున్నారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు జరగనున్న ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. ఈ భేటీలో ఎల్పీ నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. బుధవారం ఉదయం దాదావు పదకొండున్నర గంటల సమయంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పని లోపనిగా ప్రతిపక్ష నేత ఎంపిక జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.వైసీపీకి తగిన మెజార్టీ లేకపోవడంతో జనసేనకు ఆ ఛాన్స్ వచ్చింది. మరి జనసేన నుంచి నలుగురైదుగు రు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి మంత్రులుగా ఎంతమంది ప్రమాణ స్వీకారం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తం సీఎంతో కలిసి 26 మందికి ఛాన్స్ ఉంది. ఆ లెక్కన కొత్త జిల్లాలు 26 ఉన్నాయి. జిల్లాకు ఒకరికి మంత్రిగా ఛాన్స్ ఇస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.టీడీపీ నుంచి సీనియర్లు ఈసారి పదవులు ఆశిస్తున్నారు. ఈసారి ఎక్కువ సీట్లు గెలుచుకోవడంతో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. అలాగే కొత్త ఎన్నికైన మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. లేదంటే రెండున్నర ఏళ్లకు కేబినెట్‌ను మార్చే అవకాశాన్ని తోసివుచ్చలేమని అంటున్నారు. దాదావుగా 22 మంది మంత్రి పదవులు తీసుకోవాలన్నది అధినేత ఆలోచనగా పార్టీ వర్గాలు చెబుతున్నమాట. జనసేనకు మూడు, బీజేపీకి ఒకటి ఇవ్వవచ్చని అంటున్నారు. మొత్తం సీట్లలో టీడీపీ-135, జనసేన- 21, వైసీపీ-11, బీజేపీ -8 సీట్లలో గెలుపొందాయి.

ప్రజలకు మేలు గలిగేలా పరిపాలించండి

విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి అధికారంలోకి రావడం ఆనందంగా ఉందన్నారు విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామి. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఉన్నది ఉన్నట్టే మాట్లాడే వాళ్ళం తప్ప సంపాదన కోసం ఉన్న పీఠం తమది కాదన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార ముహూర్తం చాలా బలమైనదని చెప్పారు. ప్రజలకు మేలు గలిగేలా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా పరిపాలించాలని ఆశీర్వదించారు. కేంద్రంతో ఉండే సన్నిహిత, సంబంధాలతో చంద్రబాబు గొప్పగా పాలించగలరని ఆశిస్తున్నానన్నారు. అమరావతిలో కూడా శారదా పీఠం నిర్మిస్తామని తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా నిష్పక్షపాతంగా రాజశ్యామల అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని స్పష్టం చేశారు. త్వరలోనే చాతుర్మాస పూజలకోసం రుషికేశ్ వెళ్తున్నా, అందుకే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముందే ఆశీస్సులు అందిస్తున్నానన్నారు. చాతుర్మాస దీక్ష అనంతరం హైదరాబాద్‌లోని శారదా పీఠంలో స్థిరపడాలని అనుకుంటున్నట్లు ప్రకటించారు. తనకు అత్యంత ఆత్మీయుడు అయిన ఎర్రన్నాయుడు కుమారుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర కేబినెట్‌లో మంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. అమ్మ వారి కృపఎప చేత మోడీ మూడో సారి ప్రమాణస్వీకారం చేయడం ఆనందం కలిగించిందని చెప్పారు. చంద్రబాబును కొత్తగా పొగుడుతూ ఉన్నానని అనుకోవద్దన్నారు. గతంలో ఆయన గెలవాలని మురళీ మోహన్‌తో సమావేశం జరిపినట్లు తెలిపారు. అందులో భాగంగా సాధువులందరితో కలిసి పూజలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. ఎవరికీ భయపడి ఈ ప్రెస్ మీట్ పెట్టడం లేదన్నారు. తనపై, శారదాపీఠంపై తప్పుడు అభిప్రాయాలు వెల్లడించకుండా ఉండాలని ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. చంద్రబాబు అంటే తనకు చాలా గౌరవం అన్నారు. ఆయన చాలా సీనియర్ నేతని.. మరికొన్ని కాలాలపాటు ఆయురారోగ్యాలతో బాగుండాలని కోరుకున్నారు. ఈసారైనా దేవాలయాల పాలన బాగుండేలా చూడాలని స్వరూపానంద విజ్ఞప్తి చేశారు.

రాజకీయాలకు కేశినేని నాని గుడ్‌బై

విజయవాడ : బెజవాడ రాజకీయలో కీలక పరిణామం చోటు చేసుకుంది.. మాజీ ఎంపీ కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ప్రత్యక్ష రాజకీయాలనుంచి వైదొలుగుతున్నాను అంటూ ప్రకటించారు.. తనను రెండు సార్లు ఎంపీగా గెలిపించిన విజయవాడ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు నాని.. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు బెజవాడ మాజీ ఎంపీ.. కాగా, 2014, 2019 ఎన్నిలకలో టీడీపీ నుంచి బరిలోకి దిగి బెజవాడ ఎంపీగా గెలిచిన నాని.. మొన్నటి ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు.. ఇక, ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన తమ్ముడు కేశినేని చిన్నిపై నాని ఓడిపోయిన విషయం విదితమే.. ఈ నేపథ్యంలోనే ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇక, ట్విట్టర్ (ఎక్స్)లో ఆయన పోస్టును పరిశీలిస్తే.. జాగ్రత్తగా ఆలోచించి, ఆలోచించిన తర్వాత నేను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను మరియు నా రాజకీయ ప్రయాణాన్ని ముగించాను.. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా విజయవాడ ప్రజలకు సేవ చేయడం అవురూపమైన గౌరవం. విజయవాడ ప్రజల స్థైర్యం మరియు దృఢసంకల్పం నాకు స్ఫూర్తినిచ్చాయి, వారి తిరుగులేని మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను రాజకీయాలకు దూరమవుతున్నా, విజయవాడ పట్ల నా నిబద్ధత బలంగానే ఉంది. విజయవాడ అభివృద్ధికి నేను చేయగలిగిన విధంగా మద్దతు ఇస్తూనే ఉంటాను. నా రాజకీయ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను కొత్త అధ్యాయానికి వెళుతున్నప్పుడు, నేను ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను మరియు అమూల్యమైన అనుభవాలను నాతో తీసుకువెళుతున్నాను. విజయవాడ అభివృద్ధి, శ్రేయస్సు కోసం పాటుపడుతున్న కొత్త ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు. విజయవాడ ప్రజలకు పదేళ్లపాటు సేవ చేసే అవురూపమైన అవకాశాన్ని కల్పించినందుకు మరోసారి వారికి కృతజ్ఞతలు. హృదయపూర్వక కృతజ్ఞతతో.. మీ కేశినేనా నాని అంటూ ట్వీట్ చేశారు బెజవాడ మాజీ ఎంపీ కేశినేని నాని..

పేదోడికి పట్టెడన్నం
ఏపీలో తొలి అన్న క్యాంటీన్ ఆరంభం

అమరావతి .. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందలు చేస్తూ బంపర్ విక్టరీ నమోదు చేసింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గానూ.. 164 స్థానాల్లో గెలిచి ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. కాగా గతంలో టీడీపీ ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాలను వైసీపీ సర్కార్ 2019లో అధికారంలోకి రాగానే పక్కకు పెట్టింది. వాటిని తిరిగి కంటిన్యూ చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. అందులో ప్రధానమైనది అన్న క్యాంటీన్. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉద్దేశంతో అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. 5 రూపాయిలకే పేదలకు, నాణ్యమైన, రుచికరమైన భోజానాన్ని అందించింది. 5 ఏళ్ల పాటు ఈ కార్యక్రమం నిరాటంకంగా సాగింది. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే ఈ కార్యక్రమాన్ని పక్కనపెట్టింది. ఇప్పుడు మళ్లీ టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో.. మళ్లీ అన్న క్యాంటీన్లు తెరుచుకోనున్నాయి. ఈ విషయంలో అందరికంటే ముందు ఉన్నారు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.తన 64వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినందుకు.. తన నియోజకవర్గ పరిధిలో మొట్టమొదటి అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. హిందూపురం నియోజకవర్గం నుంచి బాలకృష్ణ.. 3వ సారి గెలిచి.. హ్యాట్రిక్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.04/EE/CIR-20/SLPZ/GHMC/1-6/2024-25, తేది: 10-06-2024
పని పేరు: సివిల్ పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 192.40 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 12-06-2024 మ॥ 1.30 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 19-06-2024 మ॥ 1.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: EE, CIR-20, SLPZ, సెల్: 9849906745.
సం॥ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.323-PP/CL/Advt/1/2024-25 , Dt : 10-06-2024

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ, IVవ పటాలము, మమ్మూరీ లైన్స్, వరంగల్
వేలము ప్రకటన
C. న



నేటి ఆధునిక వేగవంతమైన యాంత్రిక డిజిటల్ తెరల జీవితాల్లో గుండె జబ్బులు, వెన్నునొప్పులు, టైప్-2 మధుమేహం, కాన్సర్, ఉబ్బసం, కీళ్ళ నొప్పులు, అకాల మరణాలు, ఎముకల బలహీనతలు, కండరాలు బలహీన పడడం, గుండె/ఊపిరితిత్తులు బలహీన పడడం, కణజాల వ్యవస్థలు అవస్థ పడడం, స్థూలకాయ సంబంధ రుగ్మతలు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లాంటివి సర్వసాధారణం అయ్యాయి. అందువల్లనే 'సిట్టింగ్ ఈజ్ కిల్లింగ్ (అల్ప చలనశీలత లేదా నిశ్చల స్థితి ప్రాణాంతకం)' అనే నినాదం తరుచుగా, తీవ్ర స్వరంతో వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం జనాభా రోజుకు 8 లేదా అంత కన్న ఎక్కువ గంటలు సీట్లకు అతుక్కుపోతున్నారని తెలుస్తున్నది. శారీరక వ్యాయామం కొరవడడంతో ఏటా 6 శాతం మరణాలు

నిశ్చలంగా కూర్చోవడం అనారోగ్యమే

సంభవిస్తున్నాయని, 3.2 మిలియన్ అభాగ్యులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. నిత్య జీవనశైలిలో శారీరక కదలికలు లేదా వ్యాయామాలపైన తగ్గడంతో అల్ప చలన వ్యాధులు లేదా హైపోకైనెటిక్ డిసీజెస్ మానవాళిని ఉప్పెనలా ముంచనున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'హైపో' అనగా 'అల్ప' అని, 'కైనెటిక్' అనగా 'చలనం' అని అర్థంచేసుకోవాలి. మన వయస్సు, అనువంశికత, లింగం లాంటివి మన చేతుల్లో ఉండవు, వాటిని మనం ప్రభావితం చేయలేం. ఇలాంటి చలనశీల రహిత జీవన విధానంలో ప్రతి ఒక్కరు కొన్ని మార్పులు చేసుకొన్న యెడల సంపూర్ణ ఆరోగ్య భాగ్యాలతో జీవితాలు సాఫీగా సాగుతాయని గమనించాలి.ప్రతి రోజు మన దైనందిన జీవితాల్లో కనీసం 30 - 60 నిమిషాల పాటు శారీక వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలి. మన వయసు, ఆసక్తులను బట్టి కాలి నడక, రన్నింగ్, మైదాన క్రీడలు, సైక్లింగ్, యోగా, ప్రాణాయామం, ధ్యానం, జిమ్ వ్యాయామాలు లాంటివి ఎంచుకొని తప్పనిసరిగా పాటించాలి. శారీరక శ్రమకు దూరమైతే హైపోకైనెటిక్ లేదా అల్ప చలనశీల వ్యాధులు/రుగ్మతలకు దగ్గరవుతామని తెలుసుకోవాలి.మనం నిత్యం తీసుకునే ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయని గమనించాలి. అధిక సంతృప్త కొవ్వులు (సాచురేటెడ్ ఫాట్స్), అధిక లవణ వాడకం, అపరిమిత మాంసాహారం, కూరగాయలు/ఆకుకూరలను తక్కువగా తీసుకోవడం, చక్కర వాడకాన్ని తగ్గించడం లాంటి అసాధారణ ఆహారపు అలవాట్లు మన రుగ్మతలకు కారణం అవుతాయి. నిత్యం దినచర్యలో మార్పులు, పోషకాహారం తీసుకోవడంలో అశ్రద్ధ లాంటివి రోగాలకు దగ్గర చేస్తాయి. శారీరక చలనశీలత తగ్గి, అధిక కొవ్వు కలిగిన ఆహారాన్ని అపరిమితంగా తీసుకొన్న సందర్భాల్లో శరీర బరువు పెరగడం, ఒళ్లు లావెక్కడం, శరీరంలో కొవ్వు పేరుకుపోవడం, స్థూలకాయ సమస్యలు ఉత్పన్నం కావడం మనకు తెలియకుండానే ప్రమాదకర రుగ్మతలు మనల్ని చుట్టి ప్రాణాంతకంగా మారతాయి. అన్ని తెలిసి మన ఆరోగ్య పరిరక్షణకు మనమే కంకణబద్ధులం కానియెడల మనం తొవ్వుకున్న గోతిలో మనమే పడాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. అధిక కొలెస్టరాల్, ట్రైగ్లిజరైడ్స్, అల్ప సాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, రక్తంలో గ్లూకోజ్, రక్త పోటు లాంటివి అనారోగ్య హేతువులుగా గుండె జబ్బులకు, మధుమేహ సమస్యలకు దారి తీస్తాయని మరిచిపోవద్దు. ఈ అంశాలన్నీ పరిమితిని దాటితే రక్తంలో కొవ్వులు పెరిగి తీవ్ర అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది. పొగ తాగే దురలవాటుతో ఐదు రెట్ల గుండె జబుల బారిన పడాల్సి వస్తున్నదని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తూ హెచ్చరికలు చేస్తున్నాయి. పొగాకు దురలవాటుతో అధిక బీపీ, కాన్సర్ లాంటి పలు ఇతర తీవ్ర జబ్బులు కలుగుతాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటుకు దూరం అయితే హైపోకైనెటిక్ వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలుస్తున్నది. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన వ్యక్తుల్లో హైపోకైనెటిక్ వ్యాధుల సమస్యలు పలు రెట్లు పెరుగుతాయి.తీవ్ర ఒత్తిడితో హృద్రోగ సమస్యలు, వెన్ను నొప్పులు దరి చేరతాయని మరువకుండా జాగరూకతతో ఉండాలి.నిత్యం శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయని యెడల ఆరోగ్య సంక్షోభం ఏర్పడి వైద్య ఖర్చులు పెరగడం, పేదరిక ఊబీలోకి జారకపోవడం జరుగుతుందని గమనించాలి. దీర్ఘకాలం శారీరక శ్రమ లేదా వ్యాయామాలకు దూరం అయినప్పుడు మధుమేహం, బీపీ లాంటి రుగ్మతలు పెరుగుతూ 2వ, 3వ దశ అనారోగ్యాలు కలిగి గుండె జబ్బులపాలు కావడంతో హార్ట్ అటాక్/హార్ట్ స్ట్రోక్ల సంభావ్యత కూడా పెరుతుంది. మన జీవనశైలిలో శారీరక కదలికలకు చోటివ్వడం, పరిమిత పోషకాహారం తీసుకోవడం, మానసికంగా ప్రశాంత గొడుగున సమయాన్ని గడపడం, అనవసర హైరానాకు తావు ఇవ్వకుండా క్రమశిక్షణ కలిగిన ఆరోగ్యకర సమాజ స్థాపనకు మనం కూడా కారణం అవుదాం, ఆరోగ్య భారతాన్ని నిర్మించుకుందాం. హింసాత్మక సంఘటనలకు దూరంగా ఉండడం, ట్రాఫిక్ రద్దీలో అధిక సమయం గడపడం, కాలుష్యం, గ్రీన్ కవర్ తగ్గడం, మోటార్లు వాహన రవాణాకు మొగ్గు చూపడం, తీరిక సమయాల్లో డిజిటల్ తెరల విషవలయంలో దూరం, క్రీడా మైదానాలు/పార్కులు/వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు లోపించడం లాంటి కారణాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.నిత్య వ్యాయామం ఓ అద్భుత ఔషధమని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే భద్రంగా ఉందని మరువరాదు. వ్యాధి చికిత్స కన్న వ్యాధి రాకుండా జాగ్రత్త పడడం ఉత్తమమని రుజువు చేద్దాం. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందాం. ఆరోగ్యంగా ఉండడానికి నిత్యం కొంత చెమట కక్కే ప్రయత్నం చేద్దాం.

కెసిఆర్, జగన్ ల సీన్ రివర్స్

● శత్రువు శత్రువే మిత్రుడు అన్నట్లు వీరి స్నేహం ● తెలంగాణ ఉద్యమ సమయంలో జగన్ అంటే ప్రధాన శత్రువు ● అధికారంలోకి రాగానే జగన్ తో స్నేహం ● ఒకప్పుడు బద్ధ శత్రువులు ● ఆ తర్వాత గురు శిష్యులు ● అనుకున్నదొక్కటి అయ్యింది ఒక్కటి ● గురుశిష్యుల స్క్రిప్ట్ ఇలా రివర్స్ అయ్యిందేంటి!? ● గురు శిష్యుల గురించి సర్వత్రా చర్చనీ అంశం

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

అధికారం పోగానే గురుశిష్యుల సీన్ రివర్స్ అవుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటే ఇసుమంత కూడా ఇష్టపడని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే శత్రువు శత్రువే మిత్రుడు అన్న విధంగా స్నేహ హస్తము అందించారు. పేరుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల బేటి అంటూనే ఇద్దరికీ రాజకీయ శత్రువైన చంద్రబాబు నాయుడు పై ప్రత్యేక దృష్టి సారించారు. అయితే మీ ఊరు మాకెంత దూరమో మా ఊరు మీకు అంత దూరం అన్న విధంగా ఇరు రాష్ట్రాల్లో ఈ గురు శిష్యులు అధికారం కోల్పోయి ఈ గురుశిష్యుల స్కెచ్ రివర్స్ అయ్యింది.రెండు చోట్లా గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్న గురుశిష్యులు (వాళ్లు ఒప్పుకోరేమో గాని, జనం దృష్టిలో ఇదే ఉంది) ఓడిపోగా, మరో గురుశిష్యుల జంట కొత్త ముఖ్యమంత్రులుగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువుగా పరిగణించి సలహాలు తీసుకునేవారని తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కేసీఆర్ను ఈ ఏడాది జనవరిలో కలిసిన జగన్ రెండు గంటలపాటు చర్చించి, ఆయన సలహాతోనే ఏపీలో ఎమ్మెల్యేల సీట్ల మార్పును అమలు చేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గతంలో శిష్యుడు అన్న సంగతి కూడా తెలిసిందే. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఒకటే తేడా. అప్పుడు గురువు తెలంగాణ ముఖ్యమంత్రి కాగా, ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి. మాజీ గురుశిష్యుల జంటలోని కేసీఆర్-జగన్లను గమనిస్తే చాలా పోలికలు కనబడతాయి. ఒకానొక సమయంలో వీరి ఇద్దరి పాపులారిటీ, పబ్లిక్ ఇమేజ్ ఆకాశమంత ఎత్తుకు వెళ్ళిపోయింది. ఇద్దరికీ వారి వారి రాష్ట్రాలలో ఎదురు లేదు, వారిని కొట్టే మొనగాడే లేడు అన్న పరిస్థితి ఉండింది. అయితే, ఇవాళ వారిద్దరి ఇమేజ్ అనూహ్య స్థాయిలో అధఃపాతాళానికి దిగజారిపోయింది. వారి పార్టీల మనుగడే ప్రశ్నార్థకంగా మారింది, వారి అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడింది. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం. కానీ, అతి భారీ విజయాలను దక్కించుకుని, ప్రజల మన్ననలను కనీవినీ ఎరగనివిధంగా చూరగొన్న ఇలాంటి నేతలకు ఈ స్థాయిలో, ఇంత దారుణ, ఘోర పరాజయం దక్కటం చాలా తక్కువగా చూస్తాము. ఎంత ఎత్తులకు వెళ్ళారో, అంతే లోతులకు పడిపోయారు. ప్రజల చేతిలో దారుణమైన చావుదెబ్బ తిన్నారు. ఇంత ఘోర పరాజయం ఎదురవుతుందని వీరే కాదు, వీరి ప్రత్యర్థులు కూడా ఊహించలేదు. తెలంగాణ జాతిపితగా బీఆర్ఎస్ శ్రేణుల చేత అభివర్ణించబడే కేసీఆర్ ఇప్పుడు దయనీయమైన స్థితిలో ఉన్నారు. ఒకవైపు ఘోర పరాజయం బాధిస్తుంటే, మరోవైపు కూతురు జైలులో ఉండటం, ఇంకోవైపు ఫోన్ ట్యాపింగ్ వివాదంలో అరెస్ట్ అవుతారన్న వాదనలు వినబడటం వంటి విషయాలు ఒక్కసారే చుట్టుముట్టాయి. 2018 ఎన్నికల్లో 119 స్థానాలకుగానూ 88 గెలుచుకున్న బీఆర్ఎస్, గత డిసెంబర్లో 39 స్థానాలకు పడిపోయింది. ఇక నిన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా దక్కలేదు. పైగా 2 స్థానాలలో తప్పితే మిగిలిన పార్లమెంట్ నియోజకవర్గాలన్నింటిలో మూడోస్థానానికి పడిపోయింది. ఎనిమిది నియోజకవర్గాలలో డిపాజిట్ దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్రంలో తాను చక్రం తిప్పబోతున్నానని, ప్రధాని పదవి రేసులో ఉంటానని ఇటీవల బీరాలు పలికిన కేసీఆర్కు ఇప్పుడు లోక్సభలో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. రాజ్యసభలో మాత్రం నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఇంత దారుణంగా ఓడిపోవటానికి పలు కారణాలు చెబుతున్నప్పటికీ బహుళ ప్రచారంలో ఉన్న కారణం ఏమిటంటే - కవితను బయటకు తీసుకురావటంకోసం కేసీఆర్ పరోక్షంగా బీజేపీ గెలుపుకు సహకరించారు అని. ఏది ఏమైనా ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారనున్నట్లుగా ఉంది. మరోవైపు జగన్ను చూస్తే, 2019లో దాదాపు 50 శాతం ఓట్లతో ప్రజలు అతనికి అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. నాడు 151 సీట్లు వస్తాయని ఆయన, ఆయన పార్టీవారే ఊహించలేదు. ప్రతిపక్ష తెలుగుదేశం కేవలం 23 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇంత భారీ మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుని, 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఏలాలని గ్రాండ్ ప్లాన్స్ వేసిన జగన్, ఐదేళ్ళలోనే అదే జనంతో ఛీ కొట్టించుకున్నారు. గతంలో 151 సీట్లు గెలిచిన జగన్ను మధ్యలో 5 తీసేసి 11కు కుదించి కూర్చోబెట్టారు. పాత జిల్లాలలో ఎనిమిదింటిలో వైసీపీ ఖాతా కూడా తెరవలేదు. జగన్ను కంచుకోటగా భావించే రాయలసీమలో 52 స్థానాలకుగానూ కేవలం 7 సీట్లు దక్కాయి. వైనాట్ 175, వైనాట్ కుప్పం అని నినాదాలు ఇచ్చిన జగన్ను సొంత జిల్లాలోనే ఘోర పరాభవం ఎదురయింది. ఈ ఓటమికన్నా మించినట్లుగా - చంద్రబాబుకు కేంద్రంలో కీలకపాత్ర పోషించే అవకాశం రావటంతో జగన్ పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా ఉంది. ఇప్పటివరకు జగన్ను దత్తపుత్రుడిలా చూసుకున్న మోది ఇప్పుడు చంద్రబాబును పక్కన పెట్టుకుని ఎక్కడలేని గౌరవాన్నీ ఇవ్వటం వైసీపీ అధినేత జీర్ణించుకోలేని విషయమని చెప్పాలి. మరోవైపు, సీబీఐ, ఈడీ కేసుల ముప్పు మళ్ళీ జగన్ను తలపై కత్తిలాగా వేలాడబోతోంది. కేంద్రంలో చంద్రబాబు హవా సాగనుండటంతో ఆయన జగన్ను కేసులతో కట్టడిచేసి జైలుకు పంపే అవకాశాలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. ఒకవైపు తల్లి, చెల్లి దూరమైన జగన్ను ముందు ముందు పరిస్థితులు గడ్డుగా మారే అవకాశం బలంగా ఉంది. ఇద్దరూ కన్నూ మిన్నూ కానరానంతగా అహంకారంతో చెలరేగిపోయారు. తమను తాము రాజుల కాలంనాటి చక్రవర్తులలాగా ఎక్కువగా ఊహించుకున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను కీలుబొమ్మలుగా మార్చి, తమను చూసే ప్రజలు ఓటు వేస్తారని ఊహించుకున్నారు. ప్రత్యర్థులను, విమర్శించినవారిని తొక్కేయాలని చూశారు. ఇద్దరూ సంక్షేమ పథకాలపైనే ఆధారపడ్డారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో, పలువురు ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు ఉన్నాయని నివేదికలు వచ్చినా, జనం తన ముఖం చూసి ఓటు వేస్తారని కేసీఆర్ భావించారు. దళితబంధు పథకం ఎంపికకోసం లంచాలు తీసుకున్నారని 30 మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు వచ్చాయని పార్టీ సమావేశంలో చెప్పిన కేసీఆర్, వారికే టిక్కెట్లు ఇచ్చారు. దళితబంధే కాదు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వంటి అనేక పథకాల లబ్దిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు భారీగా లంచాలు తీసుకోవటంతో గ్రామీణప్రజలలో బీఆర్ఎస్పై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. దానికితోడు, తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగా లాభపడిందని జనం నమ్మారు. కేటీఆర్, హరీష్ రావు తప్పితే ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరినీ కీలుబొమ్మల్ని చేశాడు. సొంతపార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కూడా కేసీఆర్ అపాయింట్మెంట్ దొరకని పరిస్థితి. గడీ దొరలాగా ఫామ్ హౌస్కే పరిమితమయ్యాడు. సచివాలయానికి ఏడాదికి ఒకసారి వెళితే గొప్ప అన్నట్లుండేది. కాంగ్రెస్ లోని 12 మంది ఎమ్మెల్యేలను లాగేసుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేసి బీజేపీకి ప్రాణం పోశాడు. కొంతకాలం జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పుతానని బయలుదేరి, కవిత కేసుల కోసం మళ్ళీ మాట మార్చి బీజేపీకి అనుకూలంగా వ్యవహరించాడు. సింపుల్గా చెప్పాలంటే తెలంగాణకు తానే దిక్కు అనుకున్నాడు, తెలంగాణ గురించి తనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని అన్నాడు.ఇటు జగన్ కూడా గురువు అడుగుజాడలలోనే నడిచాడు. ఇంకా చెప్పాలంటే అహంకారంలో గురువుకంటే రెండాకులు ఎక్కువే చదివాడు. తన ముఖం చూసే ఓటేస్తారని కేసీఆర్ అనుకున్నాడుగానీ ఎక్కడా బయటకు అనలేదు. జగన్ బాహాటంగా ప్రకటించేశాడు తనను చూసే జనం ఓటు వేస్తారు అని, రాజ్దీప్ సర్దేశాయ్ ఇంటర్వ్యూలో ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. కేసీఆర్ హయాంలో తెలంగాణలో అభివృద్ధి జరగలేదు అని ఎవ్వరూ చెప్పలేరు. కానీ శిష్యుడి రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి శూన్యం. అతను మాత్రం ఏం చేస్తాడు, సంక్షేమ పథకాలకే ఎక్కడెక్కడి నిధులూ సరిపోనప్పుడు అభివృద్ధికి నిధులు ఎక్కడ ఉంటాయి. కేసీఆర్ అధికారంలోకి రాగానే తనను విమర్శించే ఛానల్స్ రెండింటిపై అప్రకటిత నిషేధం విధించి మీడియాకు సంకేతాలు పంపారు. ఇక్కడ జగన్ తన ఫ్యాక్షన్ శైలి చూపించాడు. సాక్షాత్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గర నుంచి, రఘురామకృష్ణంరాజు, చింతమనేని ప్రభాకర్, దేవినేని ఉమా, అచ్చెంనాయుడు వంటి ద్వితీయశ్రేణి నాయకులవరకు తనకు నచ్చని నేతలందరినీ జైలు మెట్లు ఎక్కించాడు. సోషల్ మీడియాలో వైసీపీని, తనను విమర్శించే సామాన్యులనూ వదలలేదు. సీఐడీని ప్రైవేట్ ఆర్మీలాగా వాడుకుని కక్షపూరిత రాజకీయాలను కొత్త ఎత్తులకు తీసుకెళ్ళాడు. ఆయనే స్వయంగా అలాంటి పనులు చేస్తూ ఆదర్శంగా నిలవటంతో పార్టీలోని మిగిలిన నాయకులు, కార్యకర్తలు ఆయన అడుగుజాడలలో నడిచారు. తమ ప్రత్యర్థులపై రెచ్చిపోయారు. రాష్ట్రంలో ఒక అరాచక వాతావరణం ఏర్పడింది. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని సామాన్యులు ఒక్కమాట అనాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది.జగన్ కేవలం సంక్షేమ పథకాలనే నమ్ముకున్నాడు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ పథకాల రూపంలో జనానికి డబ్బులు విరజిమ్మాడు. ఏపీ ప్రజలు మాత్రం అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు తమ సొమ్మే తమకు ఇస్తూ పన్నులరూపంలో లాగేసుకుంటున్నాడని అర్థం చేసుకున్నారు. అందుకే లబ్దిదారుల ఓట్లు కూడా వైసీపీకి పడలేదు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే మొత్తం పాలనను నడిపిస్తే, ఇక్కడ జగన్ సజ్జలతో నడిపించాడు. ఆ సజ్జలేమో రాష్ట్రంలో ఏ వర్గం సమ్మె చేసినా, ఆ వర్గం ఓట్లు తమకు అవసరంలేదంటూ చులకనగా మాట్లాడాడు. ప్రభుత్వోద్యోగులు, టీచర్లు, అంగన్వాడీలు, నిరుద్యోగులు ఆయన మాటలను శిరసావహించారు. గురువులాగే జగన్ జనానికి, సొంతపార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, చివరికి మంత్రులకు కూడా అందుబాటులో లేకుండా తాడేపల్లి ప్యాలెస్కే పరిమితమై పోయాడు. మరోవైపు పథకాల లబ్దిదారుల ఎంపికలో తెలంగాణలో జరిగినట్లే, ఏపీలో జగనన్న ఇళ్ళు, ఇళ్ళపట్టాల కేటాయింపు వంటి పథకాల లబ్దిదారుల ఎంపికలో స్థానికనేతలు పెద్ద ఎత్తున దండుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోకూడా అవినీతి బాగా పెరిగిపోయింది. ఇక మధ్యతరగతి ప్రజలపై పన్నులభారం విపరీతంగా పడింది. చివరికి చెత్తపై కూడా పన్ను విధించి చెత్తపేరును మూటగట్టుకున్నారు. ఎన్నికలముందు తనకు 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని బీరాలు పలికి, గెలిచిన తర్వాత తన కేసులు, వివేకా కేసు కోసం మోది తదితర బీజేపీ పెద్దలముందు మోకరిల్లాడు. కేంద్రంలో బీజేపీ బిల్లులకు అన్నింటికీ మద్దతు ఇచ్చాడు. అందుకే మైనారిటీలు అతనిని నమ్మలేదని రాయలసీమలో ముస్లిమ్ నియోజకవర్గాలలో కూడా వైసీపీ ఘోరంగా ఓడిపోవటాన్నిబట్టి అర్థమవుతోంది. తెలంగాణకు తానే దిక్కు అని కేసీఆర్ అనుకుంటే, జగనేమో లక్షలకోట్ల రూపాయలను ఇచ్చానుకనుక తాను దైవదూతనని, 30 ఏళ్ళపాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని అనుకున్నాడు. మొత్తానికి ఇరువురు నేతలకూ తగిన గుణపాఠం చెప్పారు. మరి గురుశిష్యులు తప్పులు తెలుసుకుని సరిదిద్దుకుని, భవిష్యత్తులో పుంజుకుంటారో లేదో కాలమే సమాధానం చెప్పాలి. విచిత్రమేమిటంటే, ఈ గురుశిష్యులకు తోడుగా మరో పెద్దాయన కూడా ఉన్నాడు. ప్రధానమంత్రి మోది కూడా ఈ తానులోనివాడే. ఆయన అహంకారాన్ని కూడా జనం బాగా కిందకు దించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నాడు. కాకపోతే, వీరిద్దరి స్థాయిలో కాకుండా, చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా మిత్ర పక్షాలసాయంతో బయటపడ్డాడు. బోర విరుచుకుని నడిచే ఆ 56 అంగుళాల ఛాతీ ఇప్పుడు మిత్రపక్షాలకు వంగివంగి నమస్కారాలు చేస్తోంది. కర్మ ఒక బూమరాంగ్, ఎవరినీ వదిలిపెట్టదనే విధంగా రెండు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన కెసిఆర్, జగన్ లకు అసలు విషయం తెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకోవడం విశేషం.

వన్నె తగ్గుతున్న తెలుగు

● తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత కొరవడుతోంది ● మాతృభాషను విస్మరిస్తున్న ప్రభుత్వాలు ● ఆంగ్లమాధ్యమం అవసరమే కానీ తెలుగును తెగనాడాలా? ● భాషపై మక్కువలేని పాలకులతోనే ఈ దౌర్భాగ్యం ● ప్రభుత్వ పాఠశాలలు మూత బడుతున్న తీరు గమనించాలి ● పాఠశాలల విలీనాలు ఎంతవరకు సమంజసం?

కోట దామోదర్
9391480475

విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని, అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా, బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు. నేటికీ మహాత్ముడి మనోవ్యథను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో అందరూ ఆలోచించాల్సిన విషయమే. భారత రాజ్యాంగం (ఆర్టికల్ 350%ూ%) మరియు కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు. యునెస్కో తో పాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నత స్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలు చేస్తోంది. భారత ప్రభుత్వం 2010 లో ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించిన ప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, మన దేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూత పడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. భాష ఒక దేశం యొక్క నాగరికత, సంస్కృతి మరియు ప్రజా జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా, భావాలు ఏకీకృతం చేయడానికి మరియు భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది , ఎక్కువగా మాట్లాడేదీ, భావోద్వేగ లేదా హృదయాను గత సంబంధం కలిగినదీ, ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష. చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి. విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్య పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి. మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం మరియు నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి. వ్యక్తిత్వ వికాసం, కళాపోషణ, సాహిత్య అభినయం, సృజనాత్మకత, తీర్పు మొదలైన వాటిలో మాతృభాష ప్రధాన పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో చదువుకోవడం వల్ల ప్రతి పాఠాన్ని కంఠస్థం చేయకుండా సులభంగా అర్థం చేసుకోవచ్చు. అర్థం చేసుకున్న పాఠం మరచిపోలేము. అంతేకాదు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. అవగాహన భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తుంది. విద్యార్థి మాతృభాషలో జ్ఞానాన్ని పెంపొందించుకుని స్వీయ రచనకు సిద్ధమవుతాడు. మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది. ఇంగ్లీషు మీడియంలో అదే చదివే పిల్లలు పాఠం పై పట్టు సాధించ లేరు. ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని, మాతృభాషా మాధ్యమం లో చదివిన వారిని పరిశీలించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై ఎక్కువ అవగాహన ఉంటుంది. ఇప్పటివరకు ఏ పార్టీ అయినా ప్రాథమిక విద్యను ఇంగ్లీష్ మీడియానికి మార్చుతామని, తెలుగు ని ఒక సబ్జెక్ట్ గా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది అంతే తప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమం లో ఉంచి ఇంగ్లీష్ ని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్క పార్టీ కూడా ఇంతవరకు హామీ ఇవ్వలేదు. తెలుగు మాధ్యమం లో చదువుకు, ఉపాధికి ఏ పార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్ల నుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమం గా మార్చారు. దీంతో పాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇక నుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుందనడంలో సందేహం లేదు. ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమంపై మక్కువ చూపుతున్నారనే ఒక్క కారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు మాతృభాష పై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పే పాఠం లోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఒకానొక సందర్భంలో మహాత్మాగాంధీ మాతృభాషలో విద్య ఉంటె స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన

తొలిసారి 77 వేలు దాటి.. చివరికి నష్టాల్లో సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. తొలిసారి 77 వేల పాయింట్ల స్థాయిని అధిగమించింది. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో మళ్లీ వెనక్కివచ్చింది. ఐటీ సహా కొన్ని ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సెన్సెక్స్, నిఫ్టీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ 76,935.41 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,400-77,079 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 203.28 పాయింట్ల నష్టంతో 76,490.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 30.95 పాయింట్ల నష్టంతో 23,259.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది. సెన్సెక్సోలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోగా.. అల్ట్రాటెక్ సిమెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.77 డాలర్లుగా ఉండగా.. బంగారం 2,312.90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యుచువల్ ఫండ్ ఆవిష్కరణ

ముంబై: ఆదిత్య బిర్లా సన్లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ అసెట్ మేనేజర్ తాజాగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ క్వాంట్ ఫండ్ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇది, క్వాంట్-ఆధారిత పెట్టుబడి థీమ్ను పాటించే ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీము. ఈ న్యూ ఫండ్ ఆఫర్ 2024 జూన్ 10 నుంచి జూన్ 24 వరకు అందుబాటులో ఉంటుంది. కొత్త ఫండ్ను ఆవిష్కరిస్తూ, "ప్రస్తుత సంక్లిష్ట మార్కెట్లలో క్వాంటిటేటివ్ ఇన్వెస్ట్మెంట్ వ్యూహాలనేవి మెరుగైన పారదర్శకత, భావోద్వేగాలకు గురికాకుండా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలు, పటిష్టమైన రిస్క్ మేనేజ్మెంట్ మొదలైన ప్రయోజనాలను కల్పించగలవి మేము విశ్వసిస్తున్నాం. మానవ నైపుణ్యం మరియు క్వాంటిటేటివ్ మోడల్స్ యొక్క సంయుక్త సామర్థ్యాలతో ఇన్వెస్టర్లకు వైవిధ్యమైన పెట్టుబడి సొల్యూషన్లను అందించాలని క్వాంట్ ఫండ్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. టెక్నాలజీ దన్ను, వివేకంతో కూడుకున్న మార్గదర్శకత్వంతో వినూత్నమైన పెట్టుబడి ప్రక్రియ ప్రయోజనాలను, కఠినతరమైన పరిశోధన ఆధారిత విధానం ద్వారా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ క్వాంట్ ఫండ్ ఇన్వెస్టర్లకు అందిస్తుంది" అని ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈవో ఎ. బాలసుబ్రమణియన్ తెలిపారు.

వీ మూవీస్ & టీవీ యాప్లో స్పోర్ట్స్ యాక్షన్

ఆర్మాక్స్ మీడియా ఇటీవలి నివేదిక ప్రకారం భారతదేశంలో 67.8 కోట్ల మంది పైచిలుకు స్పోర్ట్స్ ఆడియన్స్ ఉన్నారు. ఈ క్రీడల్లో క్రికెట్, ఫుట్బాల్ టాప్లో ఉన్నాయి. క్రికెట్కు 61.2 కోట్ల మంది, ఫుట్బాల్కు 30.5 కోట్ల మంది ఆడియన్స్ బేస్ ఉంది. ఈ వర్గం ప్రేక్షకులు డిజిటల్ మాధ్యమానికి ప్రాధాన్యం ఇచ్చే ధోరణి పెరుగుతున్న నేపథ్యంలో వారు స్పోర్ట్స్ కంటెంట్ను కనుగొనడం, వీక్షించడాన్ని టెలికం దిగ్గజం వీ మరింత సులభతరం చేస్తోంది. ఒక్క సబ్స్క్రిప్షన్ తీసుకుంటే ఈ సీజన్లో ప్రపంచంలోనే అతి పెద్ద టీ20 క్రికెట్ టోర్నమెంటును డిస్నీం హాట్స్టార్లో, అలాగే యూఈఎఫ్ఏ యూరో 2024 మరియు కోపా అమెరికా క్రీడల పోటీలన్నింటిని వీ యూజర్లు, వీ మూవీస్ అండ్ టీవీ యాప్లో వీక్షించవచ్చు. వీక్షణ అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకు ఈ ఈవెంట్లను కనెక్టెడ్ టీవీ ద్వారా కూడా స్ట్రీమ్ చేసుకునే అవకాశాన్ని వీ కల్పిస్తోంది. అంతే కాదు! డిస్నీం హాట్స్టార్, సోనీ లివ్వు యాక్సెస్సు కూడా సరళతరం చేసేలా వీ ప్రత్యేకంగా బండిల్ సబ్స్క్రిప్షన్లు కూడా అవిష్కరించింది. దీంతో క్రికెట్, ఫుట్బాల్ ప్రేమికులు తమకిష్టమైన క్రీడలకు సంబంధించిన ప్రతి క్షణాన్ని ఆస్వాదించవచ్చు.

దుబాయ్లో అద్భుత వివాహ వేదికలు

పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న కొద్దీ, తమ శాశ్వత ప్రయాణాన్ని వైభవంగా ప్రారంభించాలని తపిస్తున్న జంటల కోసం మహోన్నత వేదికలను అందించడానికి దుబాయ్ సిద్ధంగా ఉంది. సంపన్నమైన బీచ్ రిసార్ట్ నుండి నగర వైభవం వరకు, దుబాయ్ అన్ని జంటల ప్రత్యేక ప్రాధాన్యతలు మరియు కోరికలను తీర్చగల విభిన్న వివాహ గమ్యస్థానాలను కలిగి ఉంది. వాటిలో... 1. అట్లాంటిస్ ది రాయల్, దుబాయ్ .. అట్లాంటిస్ ది రాయల్ వద్ద అరేబియా గల్ఫ్లోని నీలవర్ణ జలాలు, మిరుమిట్లు గొలిపే దుబాయ్ స్కైలైన్ను కలిసే ఎమరాల్డ్ గార్డెన్లోని అందాల మధ్య వేసే జీవితపు తొలి అడుగుల చిత్రాలు ఎన్నటికీ మధురానుభూతులే ! 2. జుమేరా బీచ్లో ఫోర్ సీజన్స్ రిసార్ట్ దుబాయ్.. జుమేరా బీచ్ యొక్క బంగారు ఇసుక నేపథ్యానికి అనుగుణంగా , ఫోర్ సీజన్స్ రిసార్ట్ విలాసవంతమైన వేదిక అనుభవాలు అందిస్తుంది. మనోహరంగా అలంకరించబడిన బాల్రూమ్లో, జంటలు తమ మనసులను కలుపుకోగలవు. 3. వన్ & ఓన్లీ ది పామ్.. పామ్ జుమేరా యొక్క ల్యాండ్స్కేప్ల నేపథ్యానికి అనుగుణంగా ఉంటుంది. ఈ రిసార్ట్ , దాని అసమానమైన సేవ మరియు సూక్ష్మ అంశాల పట్ల కూడా శ్రద్ధతో, వన్ & ఓన్లీ వేడుకలో ప్రతి క్షణం అధునాతనతతో నింపబడిందని నిర్ధారిస్తుంది. 4. రిక్సోస్ ది పామ్ హోటల్ & సూట్స్.. పామ్ జుమేరా యొక్క సహజమైన తీరప్రాంతం వెంబడి రిక్సోస్ ది పామ్ దుబాయ్ హోటల్ & సూట్స్ మనోహరంగా ఉంటుంది. సహజ వైభవం మధ్య మీ ప్రేమ కథను ఆవిష్కరించడానికి సరైన నేపథ్యాన్ని అందిస్తుంది. 5. నిక్కీ బీచ్ దుబాయ్... నిక్కీ బీచ్ రిసార్ట్ & స్పా మీ కలల వివాహానికి సరైన కాన్వాస్ గా నిలుస్తుంది. ఇక్కడ అతిథులు బీచ్ క్లబ్ జెట్టీకి స్టైల్గా చేరుకోవచ్చు, మరపురాని ప్రేమ వేడుకకు వేదికను ఏర్పాటు చేస్తారు. 6. అంటారా డౌన్టౌన్ దుబాయ్... డౌన్టౌన్ దుబాయ్లోని ఈ కలలు కనే వేదిక వద్ద అధునాతనత మరియు ఆకర్షణ యొక్క సారాంశాన్ని అనుభవించండి. మీ ప్రత్యేక రోజులోని ప్రతి క్షణం పరిపూర్ణంగా మరియు ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలతో నిండి ఉంటుందని మేము నిర్ధారిస్తాము. 7. అల్ సీఫ్ హెరిటేజ్ హోటల్.. తాజా సీఫుడ్, సుగంధ అరబిక్ మెషావి మరియు ఆహ్లాదకరమైన పానీయాలతో కూడిన ఎమిరాటీ రుచులతో కూడిన మెనుని ఆస్వాదించడానికి అల్ సీఫ్ హెరిటేజ్ హోటల్ మిమ్మల్ని ఆహ్వానిస్తుంది.

గోల్కొండ కోటలో యాక్సిస్ బ్యాంక్ పరిశుభ్రత డ్రైవ్

హైదరాబాద్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం '24 సందర్భంగా భారతదేశపు ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ హైదరాబాద్లోని గోల్కొండ కోట మరియు దుర్గం చెరువులో 'ఓపెన్ ఫర్ ది ప్లానెట్ క్లీనథాన్' పేరిట పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించింది. బ్యాంకు యొక్క బ్రాంచీ ఉద్యోగులు, స్థానిక కమ్యూనిటీలు, పర్యావరణ యాక్టివిస్టులు/ఇన్ఫ్లుయెన్సర్లు, స్థానిక అధికారులతో పాటు 600 మంది పైచిలుకు వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సదరు పర్యాటక ప్రాంతం నుంచి 1310 కేజీల సంచిత వ్యర్థాలను సేకరించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రాధాన్యత గురించి స్థానికులకు వాలంటీర్లు అవగాహన కల్పించారు. బ్యాంక్ చేపట్టిన 'ఓపెన్ ఫర్ ది ప్లానెట్ క్లీనథాన్' కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా ముంబై, పుణె, వారణాసి, న్యూఢిల్లీ, గువాహటి, విశాఖపట్నం మరియు హైదరాబాద్ నగరాలు సహా పర్యాటకులు అత్యధికంగా సందర్శించే 20 పైచిలుకు ప్రాంతాల్లో జూన్ 5 నుంచి 12 వరకు ఉంటుంది. "మన భూమి. మన భవిష్యత్తు. మనం చజనరేష్ రీస్టోరేషన్ " అంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 కోసం ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిన థీమ్కి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని బ్యాంకు నిర్వహిస్తోంది. "మన భూగ్రహాన్ని కాపాడుకోవడమనేది మనలో ప్రతి ఒక్కరి బాధ్యత అని యాక్సిస్ బ్యాంక్ విశ్వసిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా తోటి పౌరుల్లో పర్యావరణంపై అవగాహన, బాధ్యతను పెంపొందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. భవిష్యత్తును పరిరక్షించుకునేందుకు మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గురించి కొత్త తరానికి తెలియజేసేందుకు ఈ సమష్టి కృషి తోడ్పడగలదని మేము ఆశిస్తున్నాం" అని కార్యక్రమాల్లో పాల్గొన్నవారిని ప్రశంసిస్తూ యాక్సిస్ బ్యాంక్ ప్రెసిడెంట్ %డ% హెడ్ (బ్రాంచ్ బ్యాంకింగ్) . ఆర్నికా దీక్షిత్ తెలిపారు.

క్యాస్ట్రోల్ కొత్త ఎడ్జ్ శ్రేణి ఉత్పత్తుల విడుదల

ముంబై : క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ ఈరోజు క్యాస్ట్రోల్ ఎడ్జ్ శ్రేణిలో అద్భుతమైన ఉత్పత్తులను ఆవిష్కరించింది. ఈ ప్రీమియం మరియు అధునాతన ఇంజన్ ఆయిల్, ఆన్-డిమాండ్ పనితీరు కోసం రూపొందించబడింది, ఇప్పుడు ప్యాసింజర్ కార్ సెగ్మెంట్ కోసం రూపొందించబడిన మూడు కొత్త వేరియంట్లను కలిగి ఉంది, ఇది ఆటోమోటివ్ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరిస్తుంది. బాలీవుడ్ నటుడు మరియు బ్రాండ్ అంబాసిడర్ షారూఖ్ ఖాన్ నటించిన స్టే ఎహెడ్ అనే ఆకర్షణీయమైన టెలివిజన్ వాణిజ్య ప్రచారం ఈ ప్రారంభానికి మద్దతునిస్తోంది. టిసివి తన గ్రాండ్ ప్రీమియర్ను 9 జూన్ 2024న ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతదేశం- పాకిస్తాన్ టి 20 మ్యాచ్ మధ్య ముగించింది, ఇది క్యాస్ట్రోల్ ఎడ్జ్ అందించే అత్యుత్తమ ప్రదర్శనను హైలైట్ చేస్తూ ఖాన్ను తాజా మరియు ఉత్తేజకరమైన అవతార్లో ప్రదర్శించింది. హాస్యభరితమైన విధానాన్ని ఉపయోగించి, షారూక్ వంటి ప్రముఖులు మీడియాకు దూరంగా ఉండే సృజనాత్మక పద్ధతులను ఈ చిత్రం నొక్కి చెబుతుంది. ఆ తర్వాత ప్రెస్లో "స్టేయింగ్ ఎహెడ్" కోసం తన చిట్కాను ప్లేస్ఫుల్గా షేర్ చేస్తూ వారికి క్యాస్ట్రోల్ ఎడ్జ్ ఇంజన్ ఆయిల్ ప్యాక్ ఇచ్చాడు. ఛాయాచిత్రకారులు తమ కెమెరాలను అమర్చారు, చివరికి స్పష్టమైన షాట్ కోసం ఆశిస్తారు. వారి ఉత్సాహం త్వరలో హాస్యాస్పదమైన నిరాశకు దారి తీస్తుంది, అయినప్పటికీ, వారు %ూ=ఖ% మళ్లీ వేగాన్ని పెంచడాన్ని చూస్తారు. ప్రకటన

ముగిసే సమయానికి, "క్యాస్ట్రోల్ ఎడ్జ్, స్టే ఎహెడ్" అంటూ, షారుఖ్ వేగంగా ముందుకు వెళ్ళిపోయారు. "షారూఖ్ ఖాన్ నటించిన ఈ ఆకర్షణీయమైన మల్టీమీడియా ప్రచారంతో మా అధిక-పనితీరు గల కార్ లూబ్రికెంట్ల శ్రేణిని క్యాస్ట్రోల్ఎడ్జ్ ని ప్రారంభించేందుకు మేము సంతోషిస్తున్నాము. "ఈ ప్రచారం షారూక్ని తనలాగా ఉపయోగించుకుంటుంది, బ్రాండ్ అతనికి నిజంగా ప్రయోజనాన్ని అందించగల అతని జీవితంలోని ఒక భాగాన్ని ప్రదర్శిస్తుంది," అని మిస్టర్. రోహిత్ తల్వార్, వైస్ ప్రెసిడెంట్ మరియు మార్కెటింగ్ హెడ్, క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ అన్నారు,

సైన్జ్ లోయని ప్రకాశవంతం చేసినా సిగ్నిఫై

హిమాచల్ వరద పునరావాసం -సి ఎస్ ఆర్ లైటెనింగ్ పోజెక్ట్, ఈ ప్రాంతంలోని 20 గ్రామాలలో 120కి పైగా అధిక తీవ్రత గల సోలార్ స్ట్రీట్లైట్లను ఏర్పాటు చేసింది. జూన్ 2023 లో హిమాచల్ ప్రదేశ్ వరుస విద్వంశాలను చూసింది. వాటిలో సైన్జ్ నది లో హటాత్తుగా వచ్చిన వరదల వల్ల (దీన్ని పిన్ పర్వతి నది అని కూడా అంటారు) ఎక్కువ విద్వంశం జరిగింది. దాని వల్ల జీవితం మీద ఆశ, జీవితం, మౌలిక సదుపాయాలు మరియు ఆస్తి యొక్క నష్టం జరిగింది. హిమాచల్ లోని కుల్లు లో సైన్జ్ లోయ అత్యధిక వర్షపాతం వల్ల మరియు వెంటనే వచ్చిన వరదల వల్ల ఎక్కువ విద్వంసాన్ని చూసింది. ఒకప్పటి పచ్చని వాతావరణం మరియు సుందరమైన ప్రకృతి దృశ్యం చీకటిలోకి వెళ్ళిపోయింది. అక్కడ ఇల్లు ద్వంశం అయిపోయాయి మరియు అక్కడి సంఘాలకు అత్యవసర సేవలు అందుబాటులో లేవు. ఈ ప్రకృతి వైపరిత్యం చాలా రోజులు సాగింది. దీని వల్ల కరెంట్ సరఫరా, సంభాషణ మరియు సంబంధాలు తరువాత

మాత్రమే పొందబడ్డాయి.

ఈ కరువులో ఆశకు ప్రయాణం పోస్తూ కాంతి పరిష్కారాలకు అతర్జాతీయ నాయకుడు అయిన సిగ్నిఫై సైన్జ్ లోయ లో వరదల వల్ల ప్రభావితం అయిన పల్లెలకు సహాయాన్ని అందించడానికి మరియు నిలకడైన కాంతి పరిష్కారాలను అందించడానికి మరియు అక్కడ జనాల జీవితాలను మెరుగుపరచడానికి ముందు వచ్చింది. సిగ్నిఫై ఈ ఆర్ ఏ ఫౌండేషన్ తో కలిసి హిమాలయన్ ఉన్నతి వాలెంటీర్లు కూడా కలిసి ఆ లోయ ని లైట్లను తిరిగి తీసుకొని వచ్చింది మరియు స్థానికుల ఆశ కి తిరిగి ప్రాణం పోసింది. కటినమైన భూభాగాలు, చెత్త రోడ్లు మరియు ఇతర అడ్డంకులు ఎన్ని ఉన్న సరే నిర్దిష్ట బృందం కష్టపడి పని చేసి కావాల్సిన సరఫరా ని డెలవర్ చేసాయి మరియు సుమారు 120 ఎక్కువ సామర్థ్యం ఉన్న సోలార్ స్ట్రీట్ లైట్ లను 20 గ్రామాలలో గ్రామ సంఘ సభ్యులను సంప్రదించి ఈ ప్రదేశంలో ఏర్పాటు చేసాయి. ఈ ప్రేరణ అనేది సిగ్నిఫై యొక్క సామాజిక భాద్యత కు ఒక నిదర్శనం మరియు ఇది ప్రజల జీవితాల మీద సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది. సైన్జ్ లోయ లో మరమ్మత్తుల పనితీరుని చూపించడానికి సిగ్నిఫై ఆశ మరియు స్థితిస్థాపకత తో కూడిన వీడియో ని రిలీజ్ చేసింది. ఈ వీడియో ద్వారా సిగ్నిఫై ప్రతి ఒక్కరికీ మెరుగైనచమెరుగైన జీవితాలు మెరుగైన ప్రపంచం జీవితాన్ని అందించడానికి చేతులు కలపడానికి అందరినీ ప్రేరేపించింది.

భారత్ ప్రధాన కేంద్రంగా కానన్ వ్యాపార విస్తరణ

తన ప్రపంచ వృద్ధి వ్యూహంలో భారతదేశం కీలక పాత్రను హైలైట్ చేస్తూ, సెమీకండక్టర్, ఫ్లాట్ ప్యానెల్ డిస్ప్లే వ్యాపారం మరియు వైద్య పరిశ్రమలో పెరుగుతున్న ఉనికితో పాటు, ఇమేజింగ్, ప్రింటింగ్ మరియు నిఘా యొక్క ప్రధాన వ్యాపార విభాగాలను బలోపేతం చేయడానికి కేనన్ఈ రోజు తన ప్రణాళికలను ప్రకటించింది. . భారతదేశం పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఈ ప్రకటనలు ముంబైలో జరిగిన కెనాన్ యొక్క వ్యూహాత్మక సమావేశంలో కీలక ప్రపంచ నాయకత్వం హాజరైన సందర్భంగా చేయబడ్డాయి. ఈ సందర్భంగా కేనన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కేనన్ ఏషియా గ్రూప్ ముఖ్య ప్రతినిధి, కేనన్ మార్కటింగ్ ఆషియా ఛైర్మన్ & సిఈఓ హోవార్డ్ ఒజావా మాట్లాడుతూ, 'కేనన్ విభిన్న డొమైన్లలో తన ప్రపంచ వారసత్వాన్ని చెక్కడం కొనసాగిస్తున్నందున, మేము గుర్తించాము భారతదేశం మన వ్యూహాత్మక ఆశయాల

గుండెల్లో నిలుస్తుంది. ఆవిష్కరణ యొక్క గొప్ప వారసత్వం మరియు శ్రేష్ఠతకు నిబద్ధతతో, కేనన్అత్యాధునిక ఇమేజింగ్ టెక్నాలజీకి పర్యాయపదంగా మారింది. భారతదే డైనమిక్ ఎకానమీ, శక్తివంతమైన సంస్కృతి మరియు టెక్-అవగాహన ఉన్న జనాభా దీనిని కానన్ను క్లిష్టమైన మార్కెట్గా మార్చింది. మరియు మా ప్రస్తుత విభాగాలు అది కెమెరాలు, ప్రింటర్లు లేదా కార్యాలయ పరిష్కారాలు అయినా, భారతీయ వినియోగదారుల విశ్వాసం మరియు విధేయతతో ఇక్కడ అభివృద్ధి చెందాయి. భారతదేశం మనకు ఒక అవకాశంగా మిగిలిపోయింది మరియు మార్కెట్ కలిగి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని గుర్తించి, మేము సెమీకండక్టర్ మరియు వైద్య వ్యాపారాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. కేనన్ వద్ద, కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను తీర్చే అధిక నాణ్యత మరియు పనితీరు ఆధారిత సాంకేతికత ద్వారా సాధికారతను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కానన్ వారసత్వం భారతదేశం యొక్క అపరిమితమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున, 2035 నాటికి కెనాన్ ఇండియా ఈ ప్రాంతంలో అగ్రగామి కంపెనీగా ఎదగాలని మేము ఆశావాద దృక్పథాన్ని కలిగి ఉన్నాము, తద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక విక్రయాల ప్రాంతంగా కెనాన్ ఆసియా తన స్థానాన్ని పొందేలా చేస్తుంది. అన్నారు.

జియో సినిమాలో అద్భుత హాలీవుడ్ కంటెంట్

అద్భుతమైన అంతర్జాతీయ కంటెంట్ ను భారతీయ ప్రేక్షకులకు అందిస్తూ మరెవ్వరికి సాధ్యం కాని రీతిలో దూసుకుపోతోంది జియో సినిమా. ఎంటర్ టైన్ మెంట్ అనుభవాన్ని మరో మరో స్థాయికి తీసుకెళ్లిన జియో సినిమా ఇప్పుడు అంతర్జాతీయ కంటెంట్ లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా సూపర్ హిట్టైన బ్లాక్ బస్టర్ సినిమాలు మరియు విమర్శకుల ప్రశంసలు పొందిన వెబ్ సిరీస్ లను అందిస్తుంది. హెచ్.బి.ఓ మరియు పీకాక్ హబ్ లాంటి గ్లోబల్ నెట్ వర్క్ నుంచి ప్రీమియం కంటెంట్ ను జియో సినిమా అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన గేమ్ ఆఫ్ త్రోన్స్, హౌస్ ఆఫ్ ద డ్రాగన్ ఎస్1, సక్సెషన్, ఓపెన్ హైమర్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ 7, బార్బీ, లాస్ట్ ఆఫ్ అజ్ లాంటి అద్భుతమైన సిరీస్ లు హాలీవుడ్ కంటెంట్ లో భాగంగా ఉన్నాయి. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా

సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హౌస్ ఆఫ్ ద డ్రాగన్ సీజన్ 2 జియో సినిమాలో జూన్ 17 నుంచి అందుబాటులో ఉండనుంది. వారానికో ఎపిసోడ్ చొప్పున ప్రతీ సోమవారం ఒక కొత్త ఎపిసోడ్ రిలీజ్ అవుతుంది. ఈ సిరీస్ జియో సినిమాలో యాడ్ ఫ్రీ కంటెంట్ గా అందుబాటులో ఉండడంతో పాటు.. ప్రాంతీయ భాషలైన హిందీ, మరాఠి, తమిళ్, తెలుగు, కన్నడ మరియు బెంగాలీ భాషల్లో ప్రేక్షకుల కోసం సిద్ధంగా ఉండనుంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి పొందిన అంతర్జాతీయ కంటెంట్ మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకుని నాన్ స్టాప్ ఎంటర్ టైన్ మెంట్ ను అందిస్తోంది జియో సినిమా. హాలీవుడ్ కంటెంట్ తో పాటు కిడ్స్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైన్ మెంట్, ప్రతీ జోనర్ లో ఉండే ఒరిజినల్స్, బ్లాక్ బస్టర్ సినిమాలు మరియు ఎక్స్ క్లూజివ్ గా టీవీ కంటే ముందే వచ్చే ప్రీమియర్స్, లైవ్ ఛానెల్స్ అన్నీ ఇప్పుడు జియో సినిమాలో సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా 4కే క్వాలిటీలో. ఈ నాన్ స్టాప్ ఎంటర్ టైన్ మెంట్ కేవలం నెలకు రూ. 29 మాత్రమే.

అనంతపురం వాసి మహబూబ్ విన్ బాషా కు మాస్టర్చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీ

నోరూరించే, హృదయాలను హత్తుకునే ఒక ప్రత్యేక ప్రదర్శనలో మహబూబ్ విన్ బాషా గౌరవనీయమైన మాస్టర్చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీని గెలుచుకున్నాడు. పేస్ట్రీ పట్ల అతనికి ఉన్న మక్కువ మరియు తన తండ్రి కబాబ్ బండిని పెద్దదిగా మార్చాలనే అంకితభావంతో, మహబూబ్ న్యాయనిర్ణేతలను మరియు వంటలో తన వినూత్న విధానంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. సీజన్ మొత్తం, జస్వీన్ కౌర్, శ్యామ్ గోపిశెట్టి, మరియు రవి ప్రకాష్ చంద్రన్లతో సహా ఇతర ప్రతిభావంతులైన హోమ్ కుక్ల నుండి మహబూబ్ విన్ బాషా గట్టి పోటీని ఎదుర్కొన్నాడు, వీరంతా టాప్ ఫోర్లో ఉన్నారు. అయినప్పటికీ, మహబూబ్ యొక్క సాటిలేని పాక నైపుణ్యాలు మరియు సృజనాత్మకత వల్ల అతనికి మాస్టర్చెఫ్ ఇండియా తెలుగు అనే ప్రతిష్టాత్మక బిరుదు లభించింది. మెహబూబ్ విన్ బాషా కుటుంబ చరిత్ర అతని విజయ మార్గంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉద్వేగభరితమైన పేస్ట్రీ చెఫ్ గా, మెహబూబ్ తన తండ్రి కబాబ్ కంపెనీ నుండి ప్రేరణ పొందాడు మరియు దానిని ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్ళాలనే అతని ఆశయం. మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు లో ఆయన పాల్గొనాలనే ఈ లక్ష్యం వెనుక ప్రేరణగా నిలిచింది. ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ, మెహబూబ్ తన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుని, వంట పట్ల తన అభిరుచిని అనుసరించి, ప్రాంతీయ రుచులను అత్యాధునిక పద్ధతులతో మిళితం చేయడంపై దృష్టి సారించాడు. తన తండ్రి వంట వారసత్వాన్ని నిర్వహించడానికి మరియు అభివృద్ధి చేయడం పట్ల అతని అంకితభావం ఆయనను మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు కిచెన్లో ప్రత్యేకంగా నిలబెట్టింది. విన్ బాషా మాట్లాడుతూ, "మాస్టర్ చెఫ్ ఇండియా

తెలుగు గెలవడం అనే జీవితకాల కల నిజమైంది" అని అన్నారు. ఈ విజయం నా కుటుంబానికి చెందినది, ముఖ్యంగా నా దివంగత తండ్రికి, వంట పట్ల ఉన్న ఉత్సాహం నన్ను దీన్ని వృత్తిగా కొనసాగడానికి ప్రేరేపించింది అన్నారు.

సిరీస్ బి నిధులకు అర్థన్ ఫైనాన్స్

రూ. 50 కోట్ల సమీకరణ

ముంబై, జూన్ 10, 2024 - స్వయం ఉపాధి పొందిన నానో మరియు మైక్రో ఎంటర్ప్రెన్యూర్ల కోసం అవసరమైన రుణాలను అందించటంలో ప్రత్యేకత కలిగిన కొత్త తరపు లెండింగ్టెక్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అర్థన్ ఫైనాన్స్, తమ సిరీస్ బి ఫండింగ్ రౌండ్ లో భాగంగా ఇన్మోఫిన్ ఇండియా ప్రోగ్రెస్ ఫండ్ మరియు తిరిగి వస్తున్న పెట్టుబడిదారు మైఖేల్ %డ% సుసాన్ డెల్ ఫౌండేషన్ వంటి భారీ పెట్టుబడిదారుల నుండి రూ. 50 కోట్లను సమీకరించింది. ఈ తాజా ఫండ్ ల జోడింపు కంపెనీ విస్తరణ మరియు సాంకేతిక పురోగతిని పెంచుతుంది.

అర్థన్ ఫైనాన్స్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ కునాల్ మెహతా మాట్లాడుతూ, "మా తదుపరి దశ వృద్ధికి ఈ నిధులు చాలా కీలకం. మేము మా సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కట్టుబడి ఉన్నాము మరియు వెనుకబడిన ప్రాంతాలలో మరిన్ని సూక్ష్మ మరియు చిన్న సంస్థలకు సేవ చేయడానికి మా పరిధిని విస్తరించనున్నాము. ఇన్మోఫిన్ మరియు మైఖేల్ %డ% సుసాన్ డెల్ ఫౌండేషన్ వంటి గౌరవప్రదమైన పెట్టుబడిదారులతో మా భాగస్వామ్యం భారతదేశంలో ఆర్థిక చేరికను పెంచే మా లక్ష్యంను బలోపేతం చేస్తుంది" అని అన్నారు.

అర్థన్ ఫైనాన్స్ ప్రస్తుతం మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది, టైర్ 2, 3 మరియు 4 నగరాల్లో స్వయం ఉపాధి కలిగిన నానో మరియు మైక్రో ఎంటర్ప్రెజ్లకు అవసరమైన మూలధనాన్ని అందిస్తోంది. ఈ కంపెనీ రూ. 2,000 నుండి రూ. 20 లక్షల వరకు రుణ మొత్తాలతో 20,000 కంటే ఎక్కువ మంది రుణగ్రహీతలకు రూ. 500 కోట్లకు పైగా పంపిణీ చేసింది.

'ఆన్సర్ బ్యాక్' ఫీచర్ తో యమహా ఫాసినో ఎస్

చెన్నై : ఇండియా యమహా మోటార్ 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారానికి అనుగుణంగా, ఆన్సర్ బ్యాక్ ఫీచర్తో ఫాస్కినో ఎస్ మోడల్ను ప్రారంభించింది. ఫాస్కినో ఎస్ స్టైలిష్ యూరోపియన్ డిజైన్, పనితీరు ప్రీమియం స్కూటర్ మోడల్, యమహా యొక్క ప

ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీలకు ఉప ఎన్నికలు

● జులై 10న పోలింగ్
● నోటిఫికేషన్ విడుదల చేసిన ఈసీ

డిల్లీ: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ వూర్తి చేసిన రోజుల వ్యవధిలోనే మరోసారి ఎలక్షన్లు ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జులై 10న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

10చోట్ల ఎమ్మెల్యేల రాజీనామాలు, మూడుచోట్ల ప్రజాప్రతినిధుల మృూ ఎతితో బైపోల్స్ అనివార్యమయ్యాయి. జులై 15 లోవు ఈ ప్రక్రియ వూర్తి చేయాల్సిఉందని ఈసీ వెల్లడించింది.

బాధ్యతలు స్వీకరించిన మోదీ.. తొలి సంతకం దీనిపైనే..?

రుపౌలీ (బిహార్), రాయ్గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మానిక్తలా (పశ్చిమ బెంగాల్), విక్రవాండీ (తమిళనాడు), అమర్వాడా (మధ్యప్రదేశ్), బద్రీనాథ్, మంగ్లౌర్ (ఉత్తరాఖండ్), జలంధర్ వెస్ట్ (పంజాబ్), డెహ్రా, హమీర్పూర్, నాలాగఢ్ (హిమాచల్ ప్రదేశ్) అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు.

మానిక్తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్మెల్యేలు మృూఎతిచెందగా.. మిగతాచోట్ల రాజీనామా చేశారు.

షెడ్యూల్ వివరాలిలా.. నోటిఫికేషన్ విడుదల: జూన్ 14, నామినేషన్లకు చివరి తేదీ: జూన్ 21, నామినేషన్ల పరిశీలన: జూన్ 24, ఉపసంహరణ గడువు: జూన్ 26, పోలింగ్ తేదీ: జులై 10, ఓట్ల లెక్కింపు: జులై 13.

ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు
విద్యను అందిస్తాం

● శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మిస్తాం ● అందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించాం
● సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేయవద్దు ● ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది
● రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంతడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసేయొద్దని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుయకుంది. గత ప్రభుత్వంలో మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు రావడం లేదని సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేసే పరిస్థితి ఉండేదని ముఖ్యమంత్రి రేవంతడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులపై దృూష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని.. కానీ సింగిల్ టీచర్ పాఠశాలలను మూసేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఉద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను వునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించావని ముఖ్యమంత్రి రేవంతడ్డి వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ఈరోజు(సోమవారం) రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా వురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవు.. పాలనకు సంబంధించి సలహాలు, సూచనలు ఎవరిచ్చినా తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా తమ బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలతో ప్రభుత్వ విద్యార్థులు పోటీపడటం గౌరవాన్ని మరింత పెంచిందని ఉద్ఘాటించారు. విద్యార్థులకు హృూఎదయపూర్వక అభినందనలు తెలిపారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారేనని గుర్తుచేశారు. తనతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని అన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లల సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. విద్య మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టె పెట్టుబడి మన సమాజానికి లాభాన్ని చేకూరుస్తుందన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని చెప్పారు. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృూష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్లో రాణించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని.. ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళ్తామని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మోడీ

● పీఎం కిసాన్ నిధుల విడుదలపై తొలిసంతకం
● 9 కోట్ల 30 లక్షల మంది రైతులకు లబ్ధి
● రూ.20 వేల కోట్ల నిధులు అర్హులైన రైతుల ఖాతాల్లో జమ

న్యూఢిల్లీ : ఆదివారం సాయంత్రం మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ.. సోమవారం పార్లమెంట్ సౌత్ బ్లాక్ లోని పీఎంఓలో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే.. మోదీ పీఎం కిసాన్ నిధుల విడుదల ఫైల్ పై తొలి సంతకం చేశారు. మోదీ సంతకంతో.. దేశవ్యాప్తంగా ఉన్న 9 కోట్ల 30 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. మొత్తం రూ.20 వేల కోట్ల నిధులు అర్హులైన రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రైతులు, వ్యవసాయ రంగాలను అభివృూఎద్ధి చేస్తామని, భవిష్యత్తులో దీనికోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతు సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తామన్న ప్రధాని.. అందులో భాగంగానే తొలి సంతకం రైతు సంక్షేమ ఫైల్ పై చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం మోదీ కేబినెట్ లో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినవారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు ఉన్నారు. వారిలో ముగ్గురు ఏపీ, ఇద్దరు తెలంగాణ ఎంపీలు. ఏపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ వర్మ.. తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారాలు చేశారు. వీరికి అధిష్టానం ఇంకా శాఖలు కేటాయించాల్సి ఉంది. అభివృూఎద్ధి కోసం ఎదురుచూస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు.. ముగ్గురు మంత్రులు ఏయే శాఖలు కేటాయిందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

ప్రధాని మోడీకి కేటీఆర్, హరీశ్ శుభాకాంక్షలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్ర మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధానిగా వరుసగా మూడో సారి ప్రమాణం స్వీకారం చేసిన మోదీజీకి అభినందనలు అని పేర్కొన్నారు. దేశ ప్రజలకు మీరు (మోదీ), ఎన్డీయే ప్రభుత్వంలోని మంత్రివర్గ సహచరులు వూర్తి పదవీకాలమంతా విజయవంతంగా సేవలందించాలని కోరుకుంటున్నా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్రెడ్డి, బండి సంజయ్కు శుభాకాంక్షలు.. కేంద్రం నుంచి గణనీయమైన నిధులు తెచ్చి రాష్ట్రాభివృూఎద్ధికి పాటుపడాలని కోరుకుంటున్నా అని హరీశ్ పేర్కొన్నారు.

ఫ్రాన్స్ పార్లమెంట్ రద్దు

● మరి 20 రోజుల్లో ఎన్నికలు
● సిద్ధమన్న అధ్యక్షుడు మేక్రాన్ స్నాప్

పారిస్: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ను రద్దు చేస్తూ స్నాప్ ఎలక్షన్స్ కు పిలుపునిచ్చారు. తాజాగా జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికల్లో విపక్ష పార్టీ నేషనల్ ర్యాలీకి సానుకూలత వ్యక్తమైన తరుణంలో మేక్రాన్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. గడువు ప్రకారం కాకుండా ముందుగానే నిర్వహించే ఎన్నికలనే స్నాప్ ఎలక్షన్స్ అంటారు. ముందస్తు ప్రకటనలు లేకుండానే, వూర్తిస్థాయి పదవీకాలం ముగియకముందే వీటిని నిర్వహించే వీలు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పలు అధికార పార్టీలు తమ వ్యూహాల్లో భాగంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుంటాయి. తమకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల నుంచి లబ్ధి పొందేందుకు, ఏదైనా ప్రతిష్టంభన నెలకొన్నప్పుడు దాని పరిష్కారం కోసం ఈ దిశగా అడుగులు వేస్తుంటాయి. ప్రస్తుతం మేక్రాన్ ప్రకటనకు గతవారం జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికలు కారణం. ఆ ఎన్నికల ఫలితాలు విపక్ష పార్టీ నేషనల్ ర్యాలీకి అనుకూలంగా ఉంటాయని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి.

మేక్రాన్ పార్టీ రినైజన్స్ను 14.8 శాతం నుంచి 15.2 శాతం ఓట్లు రావొచ్చని పేర్కొన్నాయి. ప్రతిపక్ష పార్టీకి మాత్రం 32 నుంచి 33 శాతం మధ్య ఓట్లు వస్తాయని అంచనా వేశాయి. నేషనల్ ర్యాలీ వుంజుకుంటుందన్న గుబులే ఈ ముందస్తు ఎన్నికల పిలుపుకు దోహదం చేసింది. 2027లో తన పదవీకాలం ముగిసేవరకు వేచి చూస్తే.. ఆ పార్టీ మరింత పట్టు సాధిస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2022లో మేక్రాన్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి

తెలిసిందే. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలో నేషనల్ ర్యాలీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. ఈ పార్టీ అధ్యక్షుడు జోర్డాన్ బార్డెల్లా. ప్రస్తుతం ఆయన వయసు 28 ఏళ్లే కావడం గమనార్హం. ఫ్రెంచ్ ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని ఎన్నికల ప్రకటనపై ఆయన వ్యాఖ్యానించారు. ఇక, ఈ నిర్ణయంతో వచ్చే 20 రోజుల్లో అంటే జూన్ 30న తొలిదశ ఓటింగ్ జరగనుంది. రెండో దఫా జులై 7న ఉండనుంది.

దడ పుట్టిస్తున్న మందు పాతరలు

● ఏజెన్సీలో టెన్షన్ టెన్షన్ ● వెలికితీసి నిర్వీర్యం చేస్తున్న పోలీసులు
● ఏక్షణాన ఏం జరుగుతుందోనని గిరిపుత్రుల ఆందోళనలు
● తమ ఆత్మరక్షణ కోసమే అమర్చారని మావోయిస్టుల ప్రకటనలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ములుగు జిల్లా ఏజెన్సీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులో మావోయిస్టుల మందు బాబులు దడ వుట్టిస్తున్నారు. మందుపాతర పేలి ఇప్పటికే ఒకరు మృూఎతి చెందిన విషయం తెలిసిందే. వరుసగా మావోయిస్టుల మందుపాతరలను పోలీసులు వెలికితీసి నిర్వీర్యం చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి పేలుడు వార్త ఎక్కడ, ఎప్పుడు వింటుందోనని ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో సామాన్యులు నలిగిపోతున్నారు. మరోవైవు మావోయిస్టుల ఉనికిని తొలగించేందుకు పోలీసులు ఆయుధాలతో అడవుల్లో గాలిస్తున్నారు. మరోవైవు పోలీసులను ట్రాప్ చేసేందుకు మావోయిస్టులు పెట్టిన బూజిట్రాప్ఫ ఇప్పుడు జనం గుండెల్లో గుబులు వుట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ఏజెన్సీలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో కొద్దిసేవు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నెల 3వ తేదీన కొంగల గుట్టపై మావోయిస్టులు వేసిన ఉచ్చు పేలడంతో యేసు అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మావోయిస్టులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఇంకా నిరసనలు కొనసాగుతున్నాయి. అయితే డ్రగ్స్ గుట్టు రట్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బ్యూఎందాలను రంగంలోకి దించారు. రోడ్ల వెంబడి ఏర్పాటు చేసిన మందు బాబులతో పాటు అడవుల్లో అమర్చిన మందు బాంబులను కూడా వరుసగా కూల్చివేస్తున్నారు. మూడు రోజుల క్రితం జగన్నాథవురం గ్రామ సమీపంలోని చలిమెల అడవుల్లో మందుపాతరను నిర్వీర్యం చేశారు. తాజాగా జగన్నాథవురం గ్రామ శివారులో మరో మందుపాతర లభ్యమై నిర్వీర్యం చేశారు. బాంబు నిర్వీర్య దళం మొత్తం ప్రాంతాన్ని తనిఖీ చేస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడొద్దని హెచ్చరిస్తున్నారు. అయితే మరోవైవు డ్రగ్స్ పేలుళ్లపై మావోయిస్టులు లేఖ కూడా విడుదల చేశారు. ఇన్ఫార్మర్లను అడవుల్లోకి పంపి తమ గూళ్లను కనిపెట్టి తమ చావుకు పోలీసులే కారణమని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. అయితే.. మందుపాతర పేలుళ్లతో మృూఎతి చెందిన ఏసు కూడా పోలీసుల ఆధ్వర్యంలో అడవికి వచ్చి మందుపాతరకు లొంగలేదని లేఖ ఇచ్చాడు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో చాలా పేలుడు పదార్థాలు ఉన్నాయని, మన ఆత్మరక్షణ కోసమే వాటిని అమర్చారని మావోయిస్టులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇది బీజేపీకి మేల్కొలుపే

● దాదాపు 400 సీట్లలో ఎన్డీఏ గెలుపంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు
● అనూహ్యంగా పుంజుకున్న కాంగ్రెస్ - ఇండియా కూటమి ● అంచనాలు తలకిందులు కావటంతో తలలు పట్టుకున్న కమలనాథులు ● మిత్రపక్షాలపై ఆధారం తప్పని సరికావటం ఆందోళనకరమే

న్యూఢిల్లీ 18వ లోక్సభ ఫలితాల ప్రకటనతో భారత రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా గుర్తించబడింది. ఈ రోజు నా విశ్లేషణ యొక్క ఖచ్చితత్వాన్ని ధ్రూఎవీకరిస్తూనే, బిజెపి మరియు దాని మిత్ర పక్షాలను సమర్ధవంతంగా నిలబెట్టే విధంగా అధికారంలో పెద్ద మార్పు వస్తుందని అంచనా వేయబడింది. దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ దాదావు 400 సీట్లతో బిజెపి నేతృూఎత్వంలోని ఎన్డిఎ అఖండ విజయం సాధిస్తుందని అంచనా వేసినప్పటికీ, నా విశ్లేషణ 294 సీట్లను మరింత సంప్రదాయబద్ధం గా అంచనా వేసింది. అంతిమంగా, బిజెపి (ఎన్డిఎ) 292 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. అయితే ఈ ఫలితాలు బీజేపీకి మేల్కొలువుగా నిలిచాయి. 2019లో 303 సీట్లతో వూర్తి మెజారిటీ సాధించిన పార్టీ, 2024లో దాని సంఖ్యను 240 సీట్లకు తగ్గించుకుంది-అత్యంత ప్రచారం చేసిన వారి విజయాలు ఉన్నప్పటికీ ఐదేళ్లలో 63 సీట్లను కోల్పోయింది. ఒక ముఖ్యమైన అంశం ఓట్ల శాతంలో ఒక శాతం తగ్గుదల. సీట్లు, ఓట్లు తగ్గడానికి పలు కీలక కారణాలు దోహదపడ్డాయి. మొదటిగా, బిజెపి మరియు నరేంద్ర మోడీల మితిమీరిన ఆత్మవిశ్వాసం ఓటరు ఆత్మసంతృూఎప్తికి దారి తీసి, ఓటింగ్ శాతాన్ని తగ్గించి ఉండవచ్చు. రెండవది, ఈడీమరియు సిబిఐ వంటి ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల యొక్క విస్తృూఎతమైన భయం, సోషల్ మీడియా మీమ్ల ద్వారా స్థానిక పాన్ షావు యజమానులు కూడా చర్చించారు, భయాందోళన వాతావరణాన్ని సృూఎష్టించారు.

చివరగా, ఎన్నికల ఫలితాలను రూపొందించడంలో గుర్రవు వ్యాపారం యొక్క రాజకీయాలు కీలక పాత్ర పోషించాయి. భారత రాజకీయాలలోని సంక్లిష్టతలను నావిగేట్ చేసే ఏ రాజకీయ వ్యూహకర్తకైనా ఈ డైనమిక్లను అర్థం చేసుకోవడం చాలా కీలకం. సాధారణంగా మోడీకి లేదా బిజెపికి మద్దతిచ్చే హిందూ ఓటర్లు ఓటు వేయకూడదని లేదా మరో పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని బిజెపి ఓట్ల శాతం తగ్గుదల సూచిస్తుంది. ఈ మార్పు పార్టీ వ్యూహం యొక్క పరిణామాలను నొక్కి చెబుతుంది మరియు రాజకీయ ప్రచారాలలో ఓటర్ల మనోభావాలు మరియు ప్రవర్తనను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. మూడవది మరియు ముఖ్యంగా, గుర్రవు వ్యాపారం యొక్క రాజకీయాలు సాధారణ ప్రజలకు కోపం తెప్పించాయి. ఇండోర్లో ఒక చెప్పుకోదగ్గ ఉదాహరణ జరిగింది, ఇక్కడ, బిజెపి గెలువు యొక్క బలమైన సంభావ్యత ఉన్నప్పటికీ, నామినేషన్ ఉపసంహరణ రోజున కాంగ్రెస్ అభ్యర్థిని బిజెపిలోకి తీసుకున్నారు. ఈ చర్య విస్తృూఎత విమర్శలకు దారితీసింది మరియు దేశవ్యాప్తంగా చాలా మంది తప్పుగా భావించారు. అదనంగా, బిఎస్పి మరియు ఎస్పి నుండి అభ్యర్థులకు టిక్కెట్లు ఇవ్వాలని బిజెపి నిర్ణయం, దాని స్వంత నాయకులను పక్కన పెట్టడం, మరింత వెనక్కి తగ్గింది. ఈ చర్యలు విధేయులైన బిజెపి మద్దతుదారులను దూరం చేయడమే కాకుండా పార్టీని అవకాశవాదంగా చిత్రీకరించాయి, దాని ప్రతిష్టను దెబ్బతీశాయి మరియు కీలకమైన ఓట్లను నష్టపరిచాయి.

గొర్రెల స్కామ్ దర్యాప్తులో
స్పీడు పెంచిన ఏసీబీ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ)లో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులు స్పీడ్ పెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీ లోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్ , తలసాని ఓఎస్డీ కళ్యాణ్ లను కస్టడీకి తీసుకున్నారు. కాగా జ్యుడిషియల్ రిమాండ్లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో ఏసీబీ అధికారులు సోమవారం నుంచి మూడు రోజుల పాటు రామ్ చందర్ నాయక్, కళ్యాణ్లను కస్టడీ విచారణ చేయనున్నారు. గొర్రెల స్కామ్లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్టో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది.

గులాబీ బాస్ కీలక నిర్ణయం

● పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను మర్చే యోచనలో కేసీఆర్
● త్వరలోనే బీఆర్ఎస్ సంస్థాగత మార్పులకు శ్రీకారం

లోక్సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్కు ప్రతికూలంగా రావడంతో గులాబీ బాస్ తీవ్ర నిరాశకు గురయ్యారు. కేసీఆర్తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయి. బీఆర్ఎస్ అధినేత వైఖరితో పాటు పార్టీలో కుటుంబ సభ్యుల పెత్తనంతోనే పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందంటూ లోపల, బయట పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారవూరిత వైఖరి పార్టీకి నష్టం చేస్తుందని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో కేటీఆర్ను పార్టీలో కీలక బాధ్యతల నుంచి మార్చాలని గులాబీ బాస్ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ స్థానంలో కుటుంబంలోనే మరొకరికి కేటాయించాలా లేదా బయట వ్యక్తులకు అప్పగించాలా అనేదానిపై కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారట. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు హరీష్రావుకు అప్పగించాలని లేదంటే ఎస్సీ, బీసీ సామాజికవర్గాల నుంచి ఎవరినైనా ఒకరిని ఎంపిక చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రానున్నది ఎన్నికల కాలం కావడంతో పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురాగలిగే నాయకులు ఎవరనేదానిపై గులాబి బాస్ ఫోకస్ చేశారట. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్స్వీప్ చేసింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ స్థానిక సంస్థల్లో బలపడే ప్రయత్నం చేస్తోంది. దీంతో ఈసారి ఎన్నికలు ఏకపక్షంగా ఉండబోవని.. కాంగ్రెస్తో పాటు బీజేపీ నుంచి పోటీ ఉంటుందని.. ఇద్దరి మధ్య పోటీని తట్టుకుని పార్టీని గెలువువైవు తీసుకెళ్లగలిగే నాయకుడికి కీలక బాధ్యతలు అప్పగించాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరికొద్దిరోజుల్లోనే బీఆర్ఎస్ సంస్థాగత మార్పులు తప్పవనే సంకేతాలు వెలువడుతున్నాయి.

బీసీల రాజకీయ చైతన్యంతో మారిన
పార్లమెంటు ఎన్నికల ఫలితాలు

● కొనసాగుతున్న సామాజిక మార్పును ప్రధాన పార్టీలు గుర్తెరగాలి
● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ,అధ్యక్షులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో మారుతున్న సామాజిక, రాజకీయ పరిణామాలను పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. బీసీల ఓటు బ్యాంకు పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లను కేటాయించిన పార్టీకి అగ్ర తాంబూలాన్ని అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. బీసీలలో వస్తున్న రాజకీయ చైతన్యాన్ని రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాన పార్టీలు గమనించాలని కోరారు.. త్వరలో ఎంపిక కాబడనున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్,బిజెపి అధ్యక్ష పదవులను బీసీ నేతలకే కట్టబెట్టాలని ప్రధాన పార్టీలను దాసు సురేశ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నలుగురు బీసీలకు మంత్రులుగా అవకాశాలు రాగా ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పటికీ కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే బీసీలకు దక్కయాన్ని,డిప్యూటీ సీఎం అవకాశాన్ని సహితం బీసీలకు కల్పించాలని దాసు సురేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని,కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. మారుతున్న సామాజిక పరిణామాలను, బీసీలలో ఓటు చైతన్యాన్ని గమనించి గౌరవిస్తేనే భవిష్యత్తులో పార్టీలకు మనుగడ సాధ్యమన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అభినందనల వెల్లువ

న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: కేంద్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి నీ పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అభినందించారు. తెలంగాణ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిజెపి నాయకులు రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్ లు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి కి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రచ్చ చక్రధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు గెలుపొందిన తర్వాత రాష్ట్రానికి రెండు మంత్రి పదవులు రావడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వంలో కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా దేశానికి ఎంతో సేవలు అదించారన్నారు. సమర్థతతో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పని చేశారని కొనియాడారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గంజి శ్రీనివాస్ నేతకు పదవి ఇవ్వాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తున్న టీపీసీసీ వివర్సల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేతకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవి ఇవ్వాలని పద్మశాలి సంఘం నాయకులు కోరుకుంటున్నారు. చిన్నతనంలోనే ఎన్నో ఒడిదుడులకు, ఆటుపోట్లకు ఎదురొడ్డి సామాజిక బాధ్యతతో రాజకీయంగా స్థానిక ప్రత్యర్థి వర్గాలపై రణం చేసి ఎన్నో కేసులు బనాయించిన జైలు జీవితం గడిపిన నిర్దోషిగా ధైర్యంగా నిలబడ్డ ధీశాలి. 2007 సంవత్సరంలో వనపర్తి పట్టణ పద్మశాలి యువజన సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా పదవి బాధ్యతలు చేపట్టాడు. అప్పటినుండి కుల సంఘంలో అనేక బాధ్యతలు స్వీకరిస్తూ అంచెలంచెలుగా 2026 సం.లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా భాద్యతలు స్వీకరించి ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ నిర్మాణం లో ప్రత్యేక దృష్టి సారించి సంఘ సేవకుడిగా సేవలందిస్తూన్నారు. 1995 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడిగా సీనియర్ నాయకులు డా.మల్లు రవి, జూపల్లి కృష్ణారావు డా.చిన్నారెడ్డితో పాటు పార్టీకి సేవలందించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గా భాద్యతలు స్వీకరించి తనదైనశైలిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన
ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలి

● తెలుగు కేంద్ర మంత్రులకు రేవంత్ ప్రత్యేక విజ్ఞప్తి ● పదవులు చేపట్టిన ఐదుగురు మంత్రులకు అభినందనలు ● నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలి ● ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని రేవంత్ సూచన

న్యూఢిల్లీ : కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వంలో మంత్రివర్గం కొలువుదీరింది. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని సహా 72 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు, ఏపీ నుంచి ముగ్గురు ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదుగురు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని కోరారు. తెలుగురాష్ట్రాల నుండి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ కు శుభాకాంక్షలు చెప్పారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు. విభజన చట్టంలో అనేక అంశాలకు జూన్ రెండో తేదీన ముగింపు లభించింది. ఉమ్మడి రాజధాని ప్రస్తావనకు కూడా కాలం తీరింది. అయితే పదేళ్లలోపు రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలన్నీ పరిష్కారం కావాలని లేకపోతే కేంద్రం పరిష్కారం చూపుతుందని చట్టంలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కోలేకపోయాయి. 2014 నుంచి 2019 వరకు అప్పట్లో ఉమ్మడి గవర్నర్ గా ఉన్న నరసింహన్ సమక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు అనేక సార్లు చర్చలు జరిపాయి. అయితే ఏ ఒక్క అంశంలోనూ పూర్తి పరిష్కారం లభించలేదు. ఇప్పుడు చాలా అంశాలకు కేంద్ర ప్రభుత్వమే పరిష్కారం చూపించాల్సి ఉంది. నిజానికి ఉమ్మడి సంస్థలను విభజించుకుని నిర్వహించుకుంటున్నారు. కానీ వాటి ఉమ్మడి ఆస్తులపైనే వివాదం ఉంది. ఆర్టీసీని ఎప్పుడో విభజించినా.. వాటి ఆస్తులపై ఇంకా వివాదం ఉంది. ఉమ్మడి ఆస్తులు ఎక్కడివి అక్కడే అన్న పద్ధతిలో అని తెలంగాణ భావిస్తోంది. కానీ రాజధాని కాబట్టి అన్ని హైదరాబాద్ లో ఉంటాయని.. జనాభా ప్రాతిపదికన విభజించాల్సిందేనని ఏపీ అంటోంది. వీటికి పరిష్కారం లభించాల్సి ఉంది. ఇది కీలకమన సమయం కాబట్టి కేంద్ర మంత్రుల సహకారం అవసరం కాబట్టి.. రేవంత్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఒకే పార్టీ మూడోసారి
అధికారంలోకి రావడం చరిత్ర

● మోడీ మూడోసారి ప్రధాని కావడం మరో చరిత్ర ● మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశంలో ఒకే పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం చారిత్రాత్మక ఘట్టమని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం పలువురు కేంద్ర మంత్రులను కలిసిన ఈటెల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ 1962 తర్వాత మూడవసారి ఒకే పార్టీ నుండి ఒకే వ్యక్తి ప్రధాని కావడం చాలా అరుదైన విషయం అని అన్నారు. యావత్తు దేశప్రజలు తమ ఆత్మను ఆవిష్కరించి ఓట్లు వేశారని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ 2014లో, 2019లో చేసిన అభివృద్ధికి ప్రజలు ఎంతగానో సంతోషించి మూడవసారి కూడా అధికారం అప్పజెప్పారు. దేశంలోనే పెద్ద నియోజక వర్గమైన మల్కాజ్ గిరి నుండి దాదాపు నాలుగు లక్షల మెజారిటీతో నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాష్ట్రంలో మంత్రిగా కొనసాగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంతో కలిసి మోదీ నాయకత్వంలో లోక్సభలో ఎంపీగా కొనసాగడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. దేశంలోని పేదరిక నిర్మూలనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఈటల రాజేందర్ అన్నారు.

కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ అభినందన

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగురాష్ట్రాల నుండి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నానని తెలిపారు.

ఇచ్చిన అహమీలను అమలు చేస్తాం

● కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేవడం కోసం చట్ట సభల్లో కొట్లాడుతాం ● గ్రామీణ ఉపాధి హామీ పనిని బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుంది ● రాష్ట్ర సదస్సులో సీతక్క, రాష్ట్ర మంత్రి గ్రామీణ అభివృద్ధి శాఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత ఎన్నికల ముందు గ్రామీణ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధ శుద్ధితో పనిచేస్తుందని గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను 150 రోజులకు , కనీస వేతనం 400 రూపాయలు పెంచడం పట్టణ ప్రాంతాలకు ఉపాధి పనిని విస్తరింప చేయడం కోసం ప్రయత్నం చేస్తామని గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో నిర్వహించిన సదస్సులో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్షాల కోరిక మేరకు ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తెచ్చారని చెప్పారు. కానీ నేడు బిజెపి ప్రభుత్వం ఉన్న పనిని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని చెప్పారు గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంట్లో పోరాటం చేస్తామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం పెంచాలి
రాజ్యసభ సభ్యులు శివ దాసన్ డిమాండ్

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరల కనుగుణంగా వేతనాలను పెంచాలని చట్ట ప్రకారం వారం వారం వేతనాలు చెల్లించాలని అడిగిన వారికి పని ఇవ్వకుంటే నిరుద్యోగ భృతిని కల్పించాలని రాజ్యసభ సభ్యులు శివదాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి 300 రూపాయలు ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని అన్నారు పని చేసే దగ్గర ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని చట్టంలో ఉన్న ఎక్కడా అమలు కావడం లేదని చెప్పారు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వేలాది రూపాయలను పేదల రూపంలో గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన అంటుతున్నాయని ఉపాధి కూలి పనికి పోతే రోజు కూలి 100 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయింది అని అన్నారు.

చట్టం రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం చేపడతాం
బి వెంకట్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి

వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని గ్యారెంటీ చేస్తూ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం గొంతు నిలిపే ప్రయత్నం చేస్తుందని దీని రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు ఉపాధి పనిలో యంత్రాలను నిషేధించాలని ఉన్న దానికి విరుద్ధంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 49 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు ఉపాధి హామీ పనులను నిధులను ఢిల్లీలో ఉన్న మోడీ ప్రభుత్వం డైవర్ట్ చేస్తుందని చెప్పారు కూలీలే ఉపాధి పనికి దూరంగా పోయేటట్లు కొత్త నిబంధనలను తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీయడం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం బ్యాంక్ అకౌంట్ లలో వేతనాలు వేయడం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డు అనుసంధానం చేయడం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయత్నం చేస్తుందని చెప్పారు ప్రతి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం చేసిన పనికి నిధులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టిందని చెప్పారు.

ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే భయం కూలీలలో పెరిగిందని చెప్పారు దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని అన్నారు సమస్యలతో కూడిన తీర్మానాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రవేశపెట్టారు వాటన్నిటినీ దరఖాస్తు రూపంలో మంత్రి గారికి రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య తో కూడిన బృందం అందించింది.

ఈ సదస్సుకు అధ్యక్ష వర్గంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ బి పద్మ వ్యవహరించారు అఖిల భారత కమిటీ నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు నారీ ఐలయ్య కొండమడుగు నరసింహ జగన్ వెంకటయ్య సాంబశివ ఆవుల వీరన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ అభినందన

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగురాష్ట్రాల నుండి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నానని తెలిపారు.

లెక్కలు తేల్చండి మైన్స్ శాఖపై
కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బొగ్గు కుంభకోణాలు జరిగాయి. వేలాది పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేయాలి. దేశ అభివృద్ధికి బొగ్గు చాలా అవసరం. విద్యుత్ సరఫరా ఉన్న అదే స్థాయిల్లో బొగ్గు అవసరం. బొగ్గు గనులు ఎప్పటి వరకు ఉన్నాయి , ఎన్నేళ్లు నిల్వ ఉన్నాయో అధ్యయం చేస్తాను. మోదీ మార్గదర్శకంలో ముందుకు వెళ్తాను. ఒక తెలుగు వాడిగా దేశానికి మంచి పేరు తీసుకొస్తాను. తెలుగు రాష్ట్రాలకు చెందిన మరో నలుగురు మంత్రులకు మంచి శాఖలు ఇచ్చారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం పని చేస్తాను. 12 వ తేదీన ఏపీలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరం చేస్తున్నారు.ఈ ప్రమాణ స్వీకారానికి వెళ్తాను. రామ్మోహన్ నాయుడుకు పౌరవిమానయాన శాఖ ఇవ్వడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కృషి చేస్తారు. వరంగల్లో ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం కృషి చేస్తాం అని కిష్రన్రెడ్డి పేర్కొన్నారు.

కేంద్ర మంత్రులను అభినందించిన బిజెపి మహిళా నేత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గెలు పొందిన పలువురు ఎంపీలకు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు బండి సంజయ్ కుమార్ లను రంగా రెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చందమనేని స్రవంతి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషిచేసిన సికింద్రాబాద్ ఎంపీ, రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్లను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ప్రారంభమైన తన జీవితం రెండుసార్లు దేశ ప్రధానిగా హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసన నరేంద్ర మోడీ ప్రపంచానికే పెద్దన్నగా అన్ని దేశాలు గౌరవిస్తున్నాయని గుర్తు చేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నుండి గెలుపొందిన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు గడమెత్తే నాయకులుగా పార్లమెంట్లో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే వారేనని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులై పనిచేస్తారని తెలిపారు. చెన్నమనేని స్రవంతి అభిప్రాయపడ్డారు.

నీట్ పరీక్షను రీ-కండక్ట్ చేయాలి

● నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై సీబీఐ విచారణ జరిపించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నీట్ పరీక్షను రీ-కండక్ట్ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేశ్తో పాటు బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మెడికల్ వృత్తి లోకి వెళ్ళాలి అనుకునే విద్యార్థులకి ఎంట్రన్స్ డోర్ అయిన నీట్, భారత దేశంలో అతి పెద్ద స్కామ్ అని ఆరోపించారు. నీట్ పరీక్ష అవకతవకలతో 20 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఎన్టీయే (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పై సీబీఐఎంక్వయిరీ జరిపించాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశమంతా ఎలక్షన్ ఫలితాల మీద దృష్టి సారించిన సమయంలో నీట్ రిజల్ట్ బయటికి వచ్చాయి. ఈ ఫలితాలు జూన్ 14న రావలసి ఉండగా.., ఎలక్షన్ రిజల్ట్ రోజునే హడావిడిగా విడుదల చేశారని వేముల రామకృష్ణ ఆరోపించారు. నీట్ అనేది అతి కష్టమైన పరీక్ష, ప్రతి సంవత్సరం కేవలం ఒకరు లేదా ఇద్దరు మాత్రమే అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తారు. కానీ ఈ సారి మాత్రం ఏకంగా 67 మంది అల్ ఇండియా లెవల్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఇలా ఉండగా రెండు మూడు ర్యాంక్ లు సాదించిన వారు మొత్తం 720 మార్కులకు గాను 719, 718 సాధించారు. కానీ నీట్ పరీక్ష చరిత్రలో ఇటువంటి ఫలితాలు ఎప్పుడు రాలేదు. 8 మంది విద్యార్థులకు ఒకే ఎగ్జామ్ సెంటర్ నుండి అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ రావటం బట్టే తెలుస్తుంది, నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలను బయట పెడుతుంది. ఎన్టీయే చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి జూన్ 14.న కాకుండా జూన్ 4న విడుదల చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. సాంకేతిక సమస్య వలన పరీక్ష నిర్వహించాల్సిన టైమ్ కన్నా లేటుగా నిర్వహించి, మరియు ముగించాల్సిన సమయంలోనే పరీక్ష ముగించగా, సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టు ని ఆశ్రయించగా, హడావిడిగా ఎన్టీయే వారు సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్క్స్ కలుపుతామని ప్రకటించింది. దీనివలన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోయారు. నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమైన ఎన్టీయే పై సీబీఐ దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించి, దీని వెనుక ఉన్న ఎంతటివారినైనా వదిలిపెట్టకుండా దేశ ద్రోహం కింద శిక్షించాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటుతో
బిజెపి కార్యాలయం వద్ద సంబరాలు

● 27 మందికి ఓబీసీలకు అవకాశం ● 20 ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం ● రాష్ట్రం నుండి ఇద్దరికీ అవకాశం కల్పించడం అభినందనీయం ● బిజెపి రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు : ఆనంద్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు జరువుకున్నారు. ఈ సందర్భంగా ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ఓబీసీ,(బడుగు బలహీన వర్గాలకు 47ఎస్సీ, బీసీ, ఎస్టీలకు) కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలియజేస్తూ బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద మిఠాయిలు పంచుతూ కేంద్ర మంత్రులుగా నియమితులు అయినవారికి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో తెలంగాణ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 3వ సారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పటాసులు కాల్చి మిటాయిలు పంచి సంబరాలు జరువుకున్నారు. 3సారి బిసి ప్రధాని కావటం 27మంది ఓబిసి లకు కేంద్ర మంత్రులుగా అవకాశం కల్పించి ఎస్సీ లకు 10 మంత్రులను ఎస్టి లకు 5గురు మంత్రులుగా మైనారిటీ 5గురికి కేంద్ర మంత్రులుగా అవకాశం కల్పించి మరోసారి కేంద్రములో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పరిచ్చిందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు, అలాగే రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా శ్రీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లకు కేంద్ర మంత్రులుగా బాధ్యత కల్పించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి చేయూత ను అందించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ ఉపాధ్యక్షులు సురేందర్ యాదవ్, సదానంద్ ముదిరాజ్ ఐటి సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్ ,మహిళా సెల్ కన్వీనర్ లక్ష్మి, సుజాత వివిధ జిల్లాల మోర్చా ల అధ్యక్షులు ఓబిసి మోర్చా నాయకులు పాల్గొన్నారు.

గొప్ప గొప్ప వాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే

● 90 శాతం ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే ● 10/10 వచ్చిన పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ● ప్రజలకు నమ్మకం కలిగేలా ముందుకు వెళ్తాం ● ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుకొని వచ్చిన వారే 90% ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ఉన్నా రని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రవీంద్ర భారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా వుర స్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు వురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా మా బాధ్యతను గుర్తు చేసిందని, ప్రయివేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమన్నార సీఎం రేవంత్ రెడ్డి. కార్పొరేట్ పాఠశాలలతో మా విద్యార్థులు పోటీపడటం మా గౌరవాన్ని మరింత పెంచిందని, విద్యార్థిని విద్యార్థులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.అంతేకాకుండా 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారే. నాతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే.. విద్యార్థులు రావడం లేదని సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేది.. మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి. కానీ సింగిల్ టీచర్ పాఠశాలలను మూసేయొద్దని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా ప్రభుత్వం ముందుకెళుతుంది. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను వునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించాం. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొటోఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించాం.గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశా

హాట్రిక్ పీఎం

ముచ్చటగా మూడోసారి ప్రధాని బాధ్యతలు
నెహ్రూ రికార్డు సమం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ



వరుసగా మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. కాంగ్రెస్, ఇతర పక్షాల నుంచి ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టనున్న తొలి వ్యక్తి మోదీనే కావడం విశేషం. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత 1952లో తొలిసారి లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు తర్వాత నెహ్రూ ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1957, 1962 సార్వత్రిక ఎన్నికల్లోను కాంగ్రెస్ ను ఆయన విజయ పథాన నడిపించి ప్రధానిగా నియమితులయ్యారు. నెహ్రూ కుమార్తె ఇందిరకి కూడా ఈ రికార్డు సాధ్యం కాలేదు. ఇందిరా గాంధీ నాలుగు పర్యాయాలు ప్రధానిగా చేసినా వరుస ఎన్నికల్లో గెలవలేదు. అయితే 1952లో సార్వత్రికలో ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డు మాత్రం ఇందిరా గాంధీ పేరిటే ఉంది. ఆమె 15 ఏళ్ల 350 రోజులు ప్రధాని పదవిలో ఉన్నారు. బిజెపి వరుసగా 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలవడం.. మూడోసారి కూడా నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనుండడంతో నెహ్రు సరసన నిలవనన్నారు.

న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ప్రధాని సహా 68 మంది కేంద్ర మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి దేశ, విదేశీ ప్రముఖులు,బీజేపీ అగ్రనేతలు, సీనియర్ నేతలు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్, తెలుగు రాష్ట్రాల నుంచి చంద్రబాబు, పవన్ కల్యాణ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానమంత్రి: నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు: రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మల సీతారామన్, ,సుబ్రమణ్యం జైశంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, హెచ్డీ కుమారస్వామి, పీయుష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, జితన్ రామ్ మాంఝీ, రాజీవ్ రంజన్ సింగ్, శర్బానంద్ సోనోవాల్, వీరేంద్ర కుమార్, కింజారపు రామ్మోహన్ నాయుడు, ప్రహ్లాద్ జోషీ తదితరులు ఉన్నారు.

మోడీ ముందు సవాళ్లు

మిత్రపక్షాలకు నిధులు, ప్రత్యేక హోదా

సమీప కాలంలో, మోడీ ప్రభుత్వం పార్లమెంటులో మెజారిటీని సాధించడంలో సహాయపడిన మిత్రపక్షాల డిమాండ్లను నెరవేర్చడానికి మరింత ఖర్చు చేయాల్సి రావచ్చు. కొత్త సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై చర్చల సందర్భంగా మోడీ కూటమిలోని ప్రాంతీయ పార్టీలు ఇప్పటికే తమ రాష్ట్రాలు మరియు సమాఖ్య క్యాబినెట్ స్థానాలకు మరిన్ని నిధులు డిమాండ్ చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు బీహార్ యొక్క జనతాదళ్ (యునైటెడ్) కూడా తమ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించాలనే దీర్ఘకాల డిమాండ్లను ముందుకు తెస్తున్నాయి, ఇది రాష్ట్రాలకు మరింత సమాఖ్య అభివృద్ధి నిధులను సరళమైన నిబంధనలతో పొందేందుకు వీలు కల్పిస్తుంది.

ఆర్థిక అసమానతలు

భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధి చెందింది, ఇది ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైన రేట్లలో ఒకటి, అయితే ఓటర్లు భూమిపై అసమానతలను ఎత్తి చూపారు, విస్తారమైన లోతట్టు ప్రాంతాల కంటే నగరాల్లో వృద్ధి ఎక్కువగా కనిపిస్తుంది. మోదీ హయాంలో గడిచిన దశాబ్ద కాలంలో ఆర్థిక వ్యవస్థ ఐదు స్థానాలు ఎగబాకి ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద దేశంగా నిలిచిందని, దాన్ని మూడో స్థానానికి ఎగబాకిస్తానని చెప్పారు. కానీ దేశం యొక్క తలసరి ఆదాయం ఇప్పటికీ జి20 దేశాలలో అత్యల్పంగా ఉంది.అయినప్పటికీ, మే చివరలో ఎస్%డ%పి గ్లోబల్ రేటింగ్లు భారతదేశ సావరిన్ రేటింగ్ దృక్పథాన్ని 'స్థిరంగా' నుండి 'పాజిటివ్'కి పెంచాయి, అదే సమయంలో 'బిబిబి-' వద్ద రేటింగ్ను నిలుపుకున్నాయి, దేశం యొక్క బలమైన ఆర్థిక విస్తరణ దాని క్రెడిట్ మెట్రిక్లపై నిర్మాణాత్మక ప్రభావాన్ని చూపుతోంది. మధ్యతరగతి వారే దేశానికి చోదక శక్తి అని శుక్రవారం జరిగిన కూటమి సమావేశంలో మోదీ అన్నారు. "రాబోయే రోజుల్లో మేము మధ్యతరగతి పొదుపులను పెంచడానికి, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు దానిని సాధించడానికి మా నియమాలలో ఏమి మార్చాలో చూడడానికి మేము కృషి చేస్తాము."

రిజర్వ్ బ్యాంక్ లక్ష్యం కంటే ద్రవ్యోల్బణం

ఏప్రిల్లో వార్షిక రిటైల్ ద్రవ్యోల్బణం 4.83 శాతంగా ఉంది, ఇది మార్చి కంటే కొంచెం తక్కువగా ఉంది, అయితే ఇప్పటికీ సెంట్రల్ బ్యాంక్ లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం, మొత్తం వినియోగదారుల ధరల బుట్టలో దాదాపు సగం వాటాను కలిగి ఉంది, ఇది ఏప్రిల్లో వార్షిక 8.70 శాతంగా ఉంది, అంతకు ముందు నెలలో 8.52 శాతం పెరిగింది. ఆహార ద్రవ్యోల్బణం నవంబర్ 2023 నుండి సంవత్సరానికి 8 శాతం కంటే ఎక్కువగా ఉంది.ప్రస్తుత సంవత్సరానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన ద్రవ్యోల్బణాన్ని 4.5 శాతంగా అంచనా వేసింది, అయితే ఆర్థిక వృద్ధి అంచనాను 7.2 శాతానికి పెంచింది. దేశీయ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు మోదీ గోధుమలు, బియ్యం ఎగుమతులపై నిషేధం విధించారు.

పెరిగిన నిరుద్యోగం

భారతదేశంలో నిరుద్యోగం కూడా ఎన్నికల ప్రచారంలో ప్రధాన సమస్యలలో ఒకటిగా ఉంది, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో మోడీ ప్రభుత్వం తక్కువ చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. మోడీ భారతీయ జనతా పార్టీ (బిజెపి) గ్రామీణ నియోజకవర్గాలలో మూడింట ఒక వంతు స్థానాలను కోల్పోయింది, ఓటింగ్ డేటా యొక్క విశ్లేషణలో ఉద్యోగాల కొరత మరియు ద్రవ్యోల్బణంపై గ్రామీణ ప్రాంతాలలో అసంతృప్తి ప్రతిబింబిస్తుంది. ప్రైవేట్ థింక్-ట్యాంక్ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం, భారతదేశంలో నిరుద్యోగిత రేటు మార్చిలో 7.4 శాతం నుండి ఏప్రిల్లో 8.1 శాతానికి పెరిగింది. తాజా జనవరి-మార్చి త్రైమాసి కానికి సంబంధించిన ప్రభుత్వ అంచనాల ప్రకారం 15-29 ఏళ్లలోపు పట్టణ నిరుద్యోగిత రేటు అంతకు ముందు త్రైమాసికంలో 16.5 శాతం నుంచి 17 శాతానికి పెరిగింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జనవరి-మార్చి త్రైమాసికంలో మొత్తం పట్టణ నిరుద్యోగిత రేటు 6.7 శాతంగా ఉంది, అంతకుముందు త్రైమాసికంలో 6.5 శాతంగా ఉంది. భారత ప్రభుత్వం గ్రామీణ భారతదేశంలోని త్రైమాసిక నిరుద్యోగ గణాంకాలను విడుదల చేయదు.

> 'ఈ క్యాబినెట్ యువత, అనుభవం కలబోత.. ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో మేము ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టం... 140 కోట్ల మంది భారతీ-యులకు సేవ చేయడానికి, భారతదేశ పురోగతి కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి మంత్రి మండలితో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను'
> **- మోడీ**

విదేశీ సంబంధాలు

భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రపంచ స్థాయి మరియు దృఢమైన విదేశాంగ విధానం మోడీ పరిపాలన ద్వారా ఇటీవలి ప్రధాన విజయాలుగా చెప్పబడ్డాయి. 2020 సరిహద్దు ఘర్షణ కారణంగా 20 మంది భారతీయ మరియు నలుగురు చైనా సైనికులు మరణించిన కారణంగా చైనాతో కీలక దౌత్యపరమైన ఒత్తిడి ఉంది. దేశాలు తమ సరిహద్దులో 'సుదీర్ఘమైన పరిస్థితి'ని పరిష్కరించుకోవాలని గత నెలలో మోదీ అన్నారు. చైనాకు మించి సరఫరా గొలుసులను విస్తరించేందుకు విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సిక్కు వేర్పాటువాది మరియు యునైటెడ్ స్టేట్స్ మరియు కెనడా యొక్క ద్వంద్వ పౌరుడైన గురుపత్వంత్ సింగ్ పన్నూన్ హత్యాయత్నానికి భారత అధికారి దర్శకత్వం వహించారని ఒట్టావా మరియు వాషింగ్టన్ ఆరోపించిన తర్వాత కెనడాతో సంబంధాలు కూడా దెబ్బతిన్నాయి. మేలో, కెనడియన్ పోలీసులు గత ఏడాది సిక్కు వేర్పాటువాద నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు ముగ్గురు భారతీయ వ్యక్తులను అరెస్టు చేసి అభియోగాలు మోపారు మరియు ఆ వ్యక్తులకు భారత ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయా అని తాము పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

పన్ను మినహాయింపు పరిమితి

ఈ సంవత్సరం పరిశ్రమ లాబీ గ్రూప్ వ్యక్తులకు పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని మరియు వినియోగాన్ని పెంచడంలో సహాయపడ టానికి ద్రవ్యోల్బణంతో అనుసంధానించాలని పిలుపునిచ్చింది.రుణం, ఈక్విటీ మరియు స్థిరాస్తులు వంటి వివిధ ఆస్తుల తరగతులకు పన్ను రేట్లలో స్థిరత్వాన్ని తీసుకురావడం ద్వారా ప్రభుత్వం తన మూలధన లాభాల పన్ను నిర్మాణాన్ని సమీక్షించాలని భారత పరిశ్రమల సమాఖ్య కోరింది.మోడీ తన మూడవ టర్మ్లో వినియోగాన్ని పెంచడానికి వ్యక్తుల కోసం పన్నులను తగ్గించడాన్ని చూడవలసి వస్తుంది, ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బలహీనమైన లింక్.

రైతుల ఆదాయం రెట్టింపు ఎలా?

స్తబ్దుగా ఉన్న వ్యవసాయ ఆదాయం పట్టణ మరియు గ్రామీణ భారతదేశాల మధ్య విస్తృతమైన అసమానతలకు ప్రధాన సంకేతం, ఇది విస్తృత నిరసనలకు దారితీసింది. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో 2022 నాటికి వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. అయినప్పటికీ, 2030 నాటికి గ్రామీణ తలసరి ఆదాయాన్ని 50% పెంచాలని మోడీ కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు, అయితే రైతులు అలాంటి ప్రణాళికలపై సందేహాస్పదంగానే ఉన్నారు, రాయిటర్స్ ముందుగా నివేదించింది.

భూమి, కార్మిక సంస్కరణలు

సార్వత్రిక ఎన్నికల్లో గెలిస్తే కార్మిక సంస్కరణలకు మోదీ ప్రాధాన్యత ఇవ్వగలరని ఫిబ్రవరిలో బీజేపీ అధికార ప్రతినిధి చెప్పారు. కానీ సంకీర్ణ ప్రభుత్వం మరియు బలమైన ప్రతిపక్షం యొక్క ఒత్తిళ్లతో, మోడీ అటువంటి సంస్కరణలను ఆలస్యం చేయాల్సి ఉంటుంది.కొత్త లేబర్ కోడ్లు, సంస్థలకు కార్మికులను నియమించుకోవడం మరియు తొలగించడం మరియు యూనియన్లపై ఆపరేటింగ్ పరిమితులు విధించడం సులభతరం చేస్తుంది, 2020లో పార్లమెంట్ ఆమోదించింది, అయితే కార్మికులు మరియు రాష్ట్రాల నుండి ప్రతిఘటన కారణంగా అవి ఇంకా అమలు కాలేదు.
ప్రధానిగా తన మొదటి టర్మ్లో, పారిశ్రామిక కారిడార్లు, గ్రామీణ గృహాలు మరియు విద్యుద్దీకరణ మరియు రక్షణ అవసరాల కోసం భూమిని కొనుగోలు చేయడం సులభతరం చేసే చట్టాన్ని తీసుకురావడానికి మోడీ ప్రయత్నించారు. అయితే, విపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో ఈ ప్లాన్ వెనక్కు తగ్గింది.

పీఎం కిసాన్ నిధులను విడుదలపై తొలి సంతకం

ప్రధాన మంత్రిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీ.. సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఉదయం 11.30 గంటలకు సౌత్ బ్లాక్లోని ప్రధాన మంత్రి కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు నుంచి స్వాగతం లభించింది. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మోదీ.. రైతులకు సంబంధించి అంశంపైనే తొలి సంతకం చేయడం గమనార్హం. పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తూ ఆయన సంతకం చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 9.3 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం విడుదలకు ఆమోదం వేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు

ఇదీ మోడీ చరిత్ర

ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ లోని వాద్ నగర్ లో మధ్య తరగతి కుటుంబంలో 1950లో జన్మించారు. హీరాబన్ దామోదర్ దాస్, మోదీ దంపతులకు ఆయన మూడో సంతానం. విద్యార్థి దశలోనే ఆర్ఎస్ఎస్ లో చేరారు. అతి కొద్ది కాలంలోనే బిజెపి అగ్ర నాయకత్వం దృష్టిని ఆకర్షిం చారు. మోదీని ఎల్కే అద్వానీ ప్రోత్సహించారు. 1990లో అద్వానీ రథయాత్రలో మోడీ పాల్గొన్నారు. 1992లో మురళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి - కాశ్మీర్ ఏక్తా యాత్రకు నరేంద్ర మోదీ జాతీయ ఇన్చార్జిగా పనిచేశారు. 2001లో గుజరాత్ సీఎం అయ్యారు. గోద్రా అల్లర్ల సమ యంలో నరేంద్ర మోదీ తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రాజీనామా చేయాలనే డిమాండ్లు ఎన్డీఏ మిత్ర పక్షాల నుంచి సైతం వచ్చాయి. అయినప్పటికీ 2014 మే లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టే వరకు గుజరాత్ సిఎంగా పని చేశారు. తాజాగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ ఔట్.. కొంపముంచిన అమెరికా

సూపర్ ఓవర్లు.. సంచలన ఫలితాలతో టీ20 ప్రపంచకప్ 2024 ఆసక్తికరంగా సాగుతోంది. డ్రాప్ ఇన్ పిచ్లతో సిక్సర్ల వర్షం కురువకపోయినా.. బౌండరీల మోత మోగకున్నా.. లో-స్కోరింగ్ థ్రిల్లర్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. మరీ ముఖ్యంగా పసికూన జట్లు వరల్డ్ బెస్ట్ టీమ్స్కు ఊహించని షాక్ ఇస్తున్నాయి. న్యూజిలాండ్కు పసికూన అఫ్ఘాన్ షాకిస్తే.. పాకిస్థాన్ను అమెరికా కోలుకోలేని దెబ్బ తీసింది. శ్రీలంకను బంగ్లాదేశ్ మట్టికరిపించింది. సౌతాఫ్రికాను నెదర్లాండ్స్ ఓడించినంత పని చేసింది. ఈ సంచలన ఫలితాలు.. ఆయా జట్లను ఇంటిదారి పట్టిస్తున్నాయి. పసికూనల ధాటికి న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రూప్-ఏలో భారత్, అమెరికా, కెనడా, ఐర్లాండ్లతో ఉన్న పాకిస్థాన్ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ గ్రూప్లో రెండు మ్యాచ్లకు రెండు గెలిచిన టీమిండియా 4 పాయింట్స్తో అగ్రస్థానంలో కొనసాగుతోంది. తమ చివరి రెండు మ్యాచ్లో భారత కెనడా, అమెరికాలతో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్లు గెలవడం భారత్కు పెద్ద కష్టం కాదు. పాకిస్థాన్, కెనడాపై విజయం సాధించిన అమెరికా కూడా 4 పాయింట్స్తో రెండో స్థానంలో కొనసాగుతోంది. తమ చివరి రెండు మ్యాచ్లో భారత్, ఐర్లాండ్తో తలపడనుంది. ఈ రెండింటిలో ఒక్కటి గెలిచినా అమెరికా ఖాతాలో 6 పాయింట్స్ చేరుతాయి. వారి రన్ రేట్ కూడా 0.626తో మెరుగ్గానే ఉంది.

పాక్‌పై భారత్ ఘన విజయం

ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్పై భారత్ ఆరు పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మందకొడి పిచ్పై బ్యాటర్లు తడబడినా బౌలర్లు గొప్పగా రాణించి టీమిండియాను గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ (42; 31 బంతుల్లో, 6 ఫోర్లు) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా (3/21), హారిస్ రవూఫ్ (3/21) చెరో మూడు వికెట్లు, మహ్మద్ అమీర్ (2/23) రెండు

వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. బుమ్రా (3/14) మూడు, హార్దిక్ పాండ్య రెండు (2/24), అర్షదీప్ (1/31), అక్షర్ పటేల్ (1/11) చెరో వికెట్ తీశారు. మహ్మద్ రిజ్వాన్ (31; 44 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) పోరాడాడు. అయితే ఛేదనను పాకిస్థాన్ దూకుడుగా ఆరంభించింది. అర్షదీప్ వేసిన మొదటి ఓవర్లో తొమ్మిది పరుగులు సాధించింది. ఆ తర్వాత సిరాజ్ను బాబర్ అజామ్ (13; 10 బంతుల్లో, 2 ఫోర్లు) బౌండరీతో స్వాగతం పలికాడు. కానీ బుమ్రా బంతి అందుకోవడంతో పాకిస్థాన్ స్కోరు వేగం నెమ్మదించింది.

అంతేగాక అయిదో ఓవర్లో కెప్టెన్ బాబర్ను బుమ్రా బోల్తాకొట్టించాడు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన ఉస్మాన్ ఖాన్(13; 15 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి మహ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. దీంతో 10 ఓవర్లకు 57/1తో నిలిచింది. చేతిలో తొమ్మిది వికెట్లు ఉండటంతో పాకిస్థాన్ ఫేవరేట్గానే నిలిచింది. కానీ డ్రింక్స్ బ్రేక్ తర్వాత అక్షర్ తొలి బంతికే ఉస్మాన్ను ఔట్ చేశాడు. మరో ఎండ్లో ఉన్న రిజ్వాన్ లక్ష్యాన్ని నెమ్మదిగా కరిగించాడు. ఫకర్ జమాన్ (13; 8 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) దూకుడుగా ఆడటంతో భారత్ ఆశలు సన్నగిల్లాయి. కానీ భారత బౌలర్లు గొప్పగా వుంజుకున్నారు. హార్దిక్, బుమ్రా చెలరేగడంతో పాక్ క్రమంగా వికెట్లు కోల్పోయింది. చివరి రెండు ఓవర్లలో పాక్ విజయానికి 21 పరుగులు అవసరమవ్వగా బుమ్రా కేవలం మూడు పరుగులే ఇచ్చి ఇఫ్తికర్ (5; 9 బంతుల్లో)ను ఔట్ చేశాడు. ఆఖరి తొలి బంతికే ఇమాద్ వసీమ్ (15; 23 బంతుల్లో, 1 ఫోర్)ను అర్షదీప్ ఔట్ చేసి విజయాన్ని ఖరారు చేశాడు. చివరి మూడు బంతుల్లో 16 పరుగులు అవసరమవ్వగా నసీమ్ షా వరుసగా రెండు ఫోర్లు కొట్టి ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

81/3 నుంచి 119/10 అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. కీలక ప్లేయర్లు విరాట్ కోహ్లి (4; 3 బంతుల్లో, 1 ఫోర్), రోహిత్ శర్మ (13; 12 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) మూడు ఓవర్లలోపే పెవిలియన్కు చేరారు.

ఈ దశలో వచ్చిన అక్షర్ పటేల్ (20; 18 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో పంత్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. అక్షర్ ఔటైనా పంత్ రాణించడంతో భారత్ 10 ఓవర్లకు 81/3తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ ఆ తర్వాత తొమ్మిది ఓవర్లలో 38 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌటైంది.

టీమిండియాను గెలిపించింది

రోహిత్ శర్మనే రికీ పాంటింగ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే పాకిస్థాన్పై టీమిండియా విజయం సాధించిందని చెప్పాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్లో టీమిండియా 6 పరుగుల తేడాతో పాకిస్థాన్ను ఓడించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(31 బంతుల్లో 6 ఫోర్లతో 42), అక్షర్ పటేల్(18 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 20) మినహా అంతా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసి ఓటమిపాలైంది. మహమ్మద్ రిజ్వాన్(44 బంతుల్లో ఫోర్, సిక్స్తో 31) మినహా అంతా విఫలమయ్యారు. జస్ప్రీత్ బుమ్రా(3/14) మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. బౌలింగ్లో నిప్పులు చెరిగిన బుమ్రా కారణంగానే టీమిండియా విజయం సాధించిందని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. అయితే రికీ పాంటింగ్ మాత్రం.. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే 120 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా డిఫెండ్ చేయగలిగిందని తెలిపాడు. తన ఐపీఎల్ అనుభవంతోనే రోహిత్ ఈ మ్యాచ్లో భారత్ను విజయం దిశగా నడిపించాడని చెప్పాడు. ముఖ్యంగా బౌలర్లను ఉపయోగించుకునే విషయంలో ఐపీఎల్ అనుభవం అక్కరకు వచ్చిందని చెప్పాడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ అసాధారణ ప్రదర్శన కూడా టీమిండియా విజయానికి కారణమయ్యాయని రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఐసీసీ వెబ్సైట్తో మాట్లాడుతూ పాంటింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ అనుభవం కలిగిన కెప్టెన్. పాకిస్థాన్తో మ్యాచ్లో రోహిత్ కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. జట్టులోని బౌలర్లను సమర్థవంతంగా వాడుకున్నాడు. ప్రతీ బౌలర్తో తన వ్యూహాలను పకడ్బందీగా అమలు చేశాడు. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న భారత బౌలర్లలో చాలా మంది ఐపీఎల్లో అతని కెప్టెన్సీలో ఆడివారే. దాంతో వారిని ఎప్పుడు బౌలింగ్ తీసుకురావాలి? అనే అవగాహన రోహిత్కు ఉంది. అయితే కెప్టెన్ వ్యూహం మాత్రమే రచించగలడు. బౌలర్లే దాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. హార్దిక్ పాండ్యా మాత్రం అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ముఖ్యంగా బంతితో సత్తా చాటాడు.

పాకిస్థాన్ జట్టును

ఆ దేవుడే కాపాడాలి

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్లోనూ బాబర్ ఆజామ్ సారథ్యంలోని పాకిస్థాన్ ఓటమిపాలైంది. తొలి మ్యాచ్లో పసికూన అమెరికా చేతిలో చిత్తయిన పాక్.. ఆదివారం భారత్ చేతిలో ఖంగుతిన్నది. ఈ వరుస పరాజయాలతో సూపర్ 8 అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఐర్లాండ్పై అమెరికా విజయం సాధించినా.. తమ మెరుగైన రనట్ను కాపాడుకున్నా పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. భారత్తో జరిగిన మ్యాచ్లో సమష్టిగా విఫలమైన పాకిస్థాన్ 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్, రావల్పిండి ఎక్స్ప్రెస్ షోయబ్ అక్తర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఈ పరాజయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని, ఏ మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ జట్టును ఆ దేవుడే కాపాడాలని, సూపర్-8కు కూడా చేరుతుందో? లేదోనని సందేహం వ్యక్తం చేశాడు. భారత్తో మ్యాచ్లో బౌలింగ్లో సత్తా చాటిన పాకిస్థాన్... బ్యాటింగ్లో మాత్రం తేలిపోయింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(31 బంతుల్లో 6 ఫోర్లతో 42), అక్షర్

పటేల్(18 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 20) మినహా అంతా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసి ఓటమిపాలైంది. మహమ్మద్ రిజ్వాన్(44 బంతుల్లో ఫోర్, సిక్స్తో 31) మినహా అంతా విఫలమయ్యారు. జస్ప్రీత్ బుమ్రా(3/14) మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు.

అతిగా డాట్ బాల్స్ ఆడటంతో

మ్యాచ్‌ను కోల్పోయాం

టీ20 వరల్డ్ కప్-2024లో భారత్ మరో ఘన విజయం సాధించింది. నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్తో జరిగిన హైవోల్టేజ్ మ్యాచ్లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలిచింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్లో మందకొడి పిచ్పై బ్యాటర్లు తడబడినా భారత బౌలర్లు గొప్పగా రాణించి జట్టును గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ (42; 31 బంతుల్లో, 6 ఫోర్లు) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా (3/21), హారిస్ రవూఫ్ (3/21) చెరో మూడు వికెట్లు, మహ్మద్ అమీర్ (2/23) రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. బుమ్రా (3/14) మూడు, హార్దిక్ పాండ్య రెండు (2/24), అర్షదీప్ (1/31), అక్షర్ పటేల్ (1/11) చెరో వికెట్ తీశారు. మహ్మద్ రిజ్వాన్ (31; 44 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) పోరాడాడు. టీ20 వరల్డ్ కప్లో పాకిస్థాన్పై భారత్కు ఇది ఏడో విజయం. ఇరు జట్లు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్లో తలపడగా టీమిండియాదే పైచేయి. కాగా, మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ తమ జట్టు ఓటమికి గల కారణాలు వివరించాడు. అతిగా డాట్ బాల్స్ ఆడటంతో మ్యాచ్ను కోల్పోయామని అన్నాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు తీవ్ర చర్చనీయాంశంగా మారిన పిచ్ గురించి మాట్లాడుతూ.. పిచ్ బాగానే ఉందని, ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపాడు. అయితే కొన్నిబంతులు ఎక్స్ట్రా బౌన్స్ వచ్చాయని పేర్కొన్నాడు. "మేం బౌలింగ్లో సత్తాచాటాం.

కానీ బ్యాటింగ్లో విఫలమయ్యాం. వరుసగా వికెట్లు కోల్పోవడం, అధికంగా డాట్ బాల్స్ ఆడటం ప్రతికూలంగా మారింది. ఛేదన కోసం ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగలేదు. సింపుల్గా నార్మల్గా ఆడాలనుకున్నాం. స్ట్రైక్ రొటేట్ చేస్తూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీ సాధించాలనుకున్నాం. కానీ ఈ ప్రక్రియలో డాట్ బాల్స్ ఎక్కువగా ఎదుర్కొన్నాం. ఛేదనలో టెయిలెండర్ల నుంచి పెద్దగా ఆశించలేదుపవర్ప్లేను వీలైనంత ఎక్కువగా ఉపయోగించాలనుకున్నాం. కానీ ఓ వికెట్ పడగానే పరిస్థితి మారిపోయింది. తొలి ఆరు ఓవర్లలో మా మార్కు చూపించలేకపోయాం. పిచ్ విషయానికొస్తే..ఇది బాగుంది. బంతి మంచిగానే వస్తుంది. కానీ కాస్త స్లోగా ఉంది. కొన్ని బంతులు ఎక్స్ట్రా బౌన్స్ వచ్చాయి. ఇక మిగిలిన రెండు మ్యాచ్లో విజయం సాధించడానికి ప్రయత్నిస్తాం. కూర్చొని మా తప్పుల గురించి విశ్లేషించుకుంటాం" అని బాబర్ అజామ్ అన్నాడు. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్లో పాక్ ఓడిపోయిన విషయం తెలిసిందే.

ఓమన్‌పై స్కాట్లాండ్ ఘన విజయం

టీ20 ప్రపంచ కప్ నుంచి ఇంగ్లండ్ ఔట్

టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన స్కాట్లాండ్ తమ జోరును కొనసాగిస్తోంది. వరుసగా రెండో మ్యాచ్లో విజయం సాధించింది. ఆదివారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్లో సమష్టిగా రాణించిన స్కాట్లాండ్ 7 వికెట్ల తేడాతో ఓమన్ను ఓడించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఓమన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 150 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్ ప్రతీక్ అథవాలే(40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సతో 54) హాఫ్ సెంచరీతో రాణించగా.. అయాన్ ఖాన్(39 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సఫ్యాన్ షరీఫ్(2/40) రెండు వికెట్లు తీయగా.. మార్క్ వాట్, బ్రాడ్ వీల్, క్రిస్ సోలే, క్రిస్ గ్రేవ్స్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్ 13.1 ఓవర్లలోనే 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. బ్రాండన్ మెక్ముల్లెన్(31 బంతుల్లో 9 ఫోర్లు, 2 ఫోర్లతో 61 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. అతనికి తోడుగా జార్జ్ మూన్సే(20 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సతో 41) రాణించాడు.



ఓమన్ బౌలర్లలో మెహ్రాన్ ఖాన్, అఖిబ్ , బిలాల్ ఖాన్ తలో వికెట్ తీసారు. ఈ విజయంతో స్కాట్లాండ్ గ్రూప్-బీలో అగ్రస్థానంలో నిలిచింది. ఇంగ్లండ్తో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ కేటాయించారు. ఆ తర్వాత నమీబియాపై గెలిచిన స్కాంట్లాండ్ తాజా మ్యాచ్లో ఓమన్ను ఓడించి సూపర్-8 అవకాశాలను మెరుగుపరుచుకుంది.

ఆస్ట్రేలియాతో జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్లో గెలుపొందినా.. రన్ రేట్ తగ్గకుండా గట్టి పోటీనిచ్చినా స్కాట్లాండ్ టోర్నీలో ముందడుగు వేస్తోంది. స్కాంట్లాండ్ తాజా విజయంతో ఇంగ్లండ్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. స్కాట్లాండ్తో తొలి మ్యాచ్ రద్దవ్వగా.. ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ ఘోర పరాజయం చవిచూసింది. ప్రస్తుతం ఆ జట్టు రనట్ -1.800 నెగటీవ్లో ఉంది.

ఓమన్, నమీబియా దేశాలపై ఇంగ్లండ్ గెలిచినా ఆ జట్టు ఖాతాలో 5 పాయింట్సే ఉంటాయి. అప్పుడు స్కాంట్లాండ్తో సమంగా నిలుస్తోంది. రనట్ మెరుగ్గా ఉన్న జట్టు టోర్నీలో ముందడుగు వేస్తోంది. ఆసీస్ చేతిలో స్కాంట్లాండ్ చిత్తుగా ఓడి.. ఇంగ్లండ్ తమ చివరి రెండు మ్యాచ్లో భారీ విజయం సాధిస్తే తప్పా టోర్నీలో ముందడుగు వేయలేదు. ఈ క్రమంలోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్కు నిష్క్రమణ తప్పదని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2024

హైదరాబాద్: స్క్వాష్ రాకెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 3-స్టార్ నేషనల్ సర్క్యూట్ స్క్వాష్ టోర్నమెంట్ ఎన్ఎండిసి భాగస్వామ్యంతో తెలంగాణ స్క్వాష్ ఓపెన్ను ప్రకటించడం పట్ల హైదరాబాద్ స్క్వాష్ ప్రీమియర్ లీగ్ ఉత్సాహంగా ఉంది.

టోర్నమెంట్ హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ మరియు గేమ్పాయింట్, మాదాపూర్లో 12-జూన్-2024 నుండి 16-జూన్-2024 వరకు జరుగుతుంది. ఇందులో దేశంలోని అగ్రశ్రేణి స్క్వాష్ ఆటగాళ్లు పాల్గొంటారు.

కెప్టెన్‌గా రోహిత్ తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా పాకిస్థాన్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో కెప్టెన్గా రోహిత్ శర్మ ఘోర తప్పిదం చేశాడని విమర్శించాడు. ఈ మ్యాచ్లో భారత్ విజయం సాధించినా.. కెప్టెన్గా రోహిత్ తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావని అభిప్రాయపడ్డాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ మ్యాచ్లో భారత్ 6 పరుగుల తేడాతో పాకిస్థాన్ను ఓడించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(31 బంతుల్లో 6 ఫోర్లతో 42), అక్షర్ పటేల్(18 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 20) మినహా అంతా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసి ఓటమిపాలైంది. మహమ్మద్ రిజ్వాన్(44 బంతుల్లో ఫోర్, సిక్స్తో 31) మినహా అంతా విఫలమయ్యారు. జస్ప్రీత్ బుమ్రా(3/14) మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్ అనంతరం స్టార్ స్పోర్ట్స్ షోలో టీమిండియా ప్రదర్శనను విశ్లేషించిన గవాస్కర్.. రోహిత్ శర్మ కెప్టెన్సీ తీరును తప్పుబట్టాడు. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు తొలి ఓవర్ ఇవ్వకపోవడంపై

ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను లోయరార్డర్లో బ్యాటింగ్ చేయమంటే చేస్తారా? అని ప్రశ్నించాడు. అత్యుత్తమ బౌలర్ అయిన జస్ప్రీత్ బుమ్రాను తొలి ఓవర్లోనే బరిలోకి దించాలని అభిప్రాయపడ్డాడు. భారత బ్యాటర్లను బౌలర్లు రక్షించారని తెలిపాడు. ఈ మ్యాచ్లో భారత బ్యాటర్లు చాలా నిర్లక్ష్యంగా ఆడారని అసహనం వ్యక్తం చేశాడు. 'భారత క్రికెట్లో బౌలర్లు అత్యంత అరుదుగా గుర్తింపు పొందుతారు. చాలా రోజుల తర్వాత భారత బౌలర్లు మ్యాచ్ విన్నింగ్ క్రెడిట్ అందుకున్నారు.

నందమూరి బాలయ్య బర్త్‌డే గ్లింప్స్

నందమూరి బాలకృష్ణ సినిమా వస్తుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. 'న్యాచురల్ బోర్న్ కింగ్' గా, 'గాడ్ ఆఫ్ మాసెస్' గా తెలుగునాట తిరుగులేని ఫాలోయింగ్ ఆయన సొంతం. ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్నో చిత్రాలను, పాత్రలను బాలకృష్ణ అందించారు. ముఖ్యంగా మాస్‌ని మెప్పించే సినిమాలను అందించడంలో ఆయన దిట్ట. ఇటీవల వరుస విజయాలతో దూసుకు పోతున్న బాలకృష్ణ, తన 109వ చిత్రం 109'తో మాస్‌ని అలరించడానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు.

తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది. జూన్ 10వ తేదీన బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. "జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు" అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంది.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 8న నుండి ఇప్పటికే చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేయగా విశేష స్పందన లభించింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ మరింత ఆకర్షణగా ఉంది. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగా, పవర్ ఫుల్ గా చూపిస్తుంటారు. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది. బాలకృష్ణ పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని గ్లింప్స్‌ని బట్టి అర్థమవుతోంది. చూడటానికి స్టైలిష్‌గా ఉంటూ, అసలుసిసలైన వయలెన్స్ చూపించే పాత్రలో బాలకృష్ణను చూడబోతున్నాం. అభిమానులు, మాస్ ప్రేక్షకులు బాలకృష్ణను ఎలాగైతే చూడాలి అనుకుంటారో.. అలా ఈ గ్లింప్స్ లో కనిపిస్తున్నారు.

14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ అనౌన్స్ మెంట్

గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను పూర్తి చేసి ఇండియన్ సినిమా క్రేజీ కాంబినేషన్‌లలో ఒకటిగా నిలిచారు. అత్యధిక వసూళ్లు రాబట్టిన సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను అందించిన తర్వాత ఈ మ్యాసివ్ ఎపిక్ కాంబో మళ్లీ చేతులు కలిపింది. వీరిద్దరూ నాలుగోసారి జత కడుతున్నారు. బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో చిత్రం ఈ రోజు పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. 'లెజెండ్' సినిమా నిర్మాణ భాగస్వాములైన రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

జూన్ 15న 'సరిపోదా శనివారం' ఫస్ట్ సింగిల్

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోద శనివారం'లో సూర్య పాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్-ప్యాక్డ్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ అడ్రినలిన్‌తో కూడిన యూనిక్ అడ్వంచర్ ని భారీ కాన్వాస్‌పై హై బడ్జెట్‌తో డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మూవీ టీం మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేసింది. సరిపోదా శనివారం ఫస్ట్ సింగిల్ జూన్ 15 రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. జేక్స్ బిజోయ్ ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్ కంపోజ్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ వీడియోలో నాని స్లో మోషన్ లో నడుచుకుంటూ వచ్చి క్లాత్ ని తొలగించాక టేప్ రికార్డ్ రివిల్ కావడం, పవర్ ప్యాక్డ్ మ్యూజిక్ వినిపించడం చాలా క్రియేటివ్, ఇంట్రస్టింగ్ గా వుంది. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డివోపీగా పని చేస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

'మహారాజ'ని తెలుగు ఆడియన్స్ డెఫినెట్ గా ఇష్టపడతారు-విజయ్‌సేతుపతి

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్ స్టోన్ మూవీ 'మహారాజ'రిలీజ్ కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్ ఫుల్ రోల్‌లో నటించారు. విజయ్ సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలోమ్యాసీవ్‌గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా రామోజీరావు గారికి అంజలి ఘటిస్తున్నాను. ఆయన మృతి ఎంతో బాధకలిగించింది. హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు మోమోరిస్ ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి స్టన్ అయిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు గారి విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం.

తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రామోజీరావుకి నివాళులు

సినీ దిగ్గజ నిర్మాత, ఈనాడు సంస్థ వ్యవస్థాపకుడు శ్రీరామోజీరావుగారు మృతితో శోకసంద్రంలో మునిగిన తెలుగు సినీ ఇండస్ట్రీ. నేడు ఆయన మృతికి నివాళులర్పిస్తూ తెలుగు సినీ ప్రముఖులు టీ ఎఫ్‌పిసిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత, దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావుగారు, నిర్మాత కేఎస్ రామారావుగారు, పరుచూరి గోపాలకృష్ణ గారు, విజయేంద్ర ప్రసాద్‌గారు, మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి గారు, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్‌గారు, డైరెక్టర్ అజయ్ కుమార్‌గారు, డైరెక్టర్ అసోసియేషన్ సెక్రెటరీ సుబ్బారెడ్డి గారు టిఎఫ్‌పిసి ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ గారు, సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు, స్రవంతి రవి కిషోర్ గారు, అంబటి శ్రీను గారు, విజయేంద్ర రెడ్డి గారు, శివలింగ ప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామోజీరావు గారికి నివాళులర్పిస్తూ విజయేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ : రామోజీరావు గారితో నాకు డైరెక్ట్ గా ఎలాంటి అనుబంధం లేదు. కానీ ఆయన సమయానికి ఎంతో విలువ ఇచ్చే వ్యక్తి. సినిమా అంటే వినోదమే కాదు విజ్ఞానం కూడా అని చెప్పిన వ్యక్తి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి అని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు.

చివరి షెడ్యూల్లో "బేవార్స్ గాడు"

శ్రీ శోభా క్రియేషన్స్ పతాకంపై హర్షవర్ధన్ ,నిహారిక హీరో హీరోయిన్లుగా బి వి అంజనీ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం "బేవార్స్ గాడు" చిత్రం రెండు షెడ్యూల్ కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ పరిసరప్రాంతాలలో పూర్తి చేసుకొని ప్రస్తుతం హైదరాబాద్ పరిసరప్రాంతాలో చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకొంటుంది. ఈ సందర్భంగా దర్శకుడు బి వి అంజనీ ప్రసాద్ మాట్లాడుతూ... ఈ షెడ్యూల్‌తో పాటల చిత్రీకరణ మినహా.టాకిపార్ట్ పాటు పూర్తవు తుందని కీలక పాత్రలో సుమన్ నటిస్తున్నారు. గత జన్మలో కన్నతల్లి చావుకు కారకుడైన కొడుకు. ప్రస్తుత జన్మలో ఆ కొడుకు మళ్లీ జన్మించి కన్నతల్లి రుణాన్ని ఎలా తీర్చుకున్నాడు అన్నదే ముఖ్య కథాంశం సోషియో ఫాంటసీగా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేవిధంగా ఉంటుంది ఈ చిత్రంలో నాలుగు పాటలు ,నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు'.

సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "శ్రీ శ్రీ శ్రీ రాజావారు"

శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై జూనియర్ ఎన్‌టిఆర్ బావమరిది నార్నె నితిన్ , సంపద హీరోహీరోయిన్లుగా ప్రముఖ దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ "శ్రీ శ్రీ శ్రీ రాజావారు". అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యుఎ సర్టిఫికెట్ పొందటం తో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ " జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ నటించిన ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయి.

ఫెంటాస్టిక్ పెర్ఫార్మెన్స్, ఎక్స్ ట్రార్డినరీ విఎఫ్ఎక్స్‌తో 'కల్కి 2898 ఎడి'

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898, మ్యాసీవ్ అంచనాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ట్రైలర్ ఫైనల్లీ రిలీజ్ అయ్యింది. 'కల్కి 2898' సినిమాటిక్ యూనివర్స్ ని ఎక్స్ ట్రార్డినరీగా పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్క సెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్‌లోకి తీసుకెళ్ళింది. టాప్ క్లాస్ సైన్స్ ఫిక్షన్, అత్యద్భుతం అనిపించింది. సినిమా ట్రైలర్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లిష్ తో సహా పలు భాషల్లో చూడటానికి అందుబాటులో ఉంది.

ఎలక్ట్రిఫైయింగ్ ట్రైలర్‌లో, మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన యాక్షన్ పవర్ ని ప్రజెంట్ చేసి, అశ్వత్థామ పాత్రకు ప్రాణం పోశారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ తన అద్భుతమైన పాత్రలో నిజంగా గుర్తుపట్టలేనంతగా కనిపిస్తున్నారు. ఎక్సయిట్మెంట్ ని మరింతగా పెంచుతూ ఫ్యూచర్ వెహికల్, బెస్ట్ ఫ్రెండ్ 'బుజ్జి'తో ప్రభాస్ తన పవర్-ప్యాక్డ్ యాక్షన్, కెమిస్ట్రీతో అదరగొట్టారు. దీపికా పదుకొనే ప్రతి ఫ్రేమ్‌లో ఎమోషన్స్ తో నెరేటివ్ కి డెత్ ని జోడిస్తుంది. దిశా పటాని తన అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఆకట్టుకుంది. ట్రెయిలర్ హొరిజోన్‌లో 'సయా యుగ్' (కొత్త యుగం) రాబోయే బాటిల్ గురించి రిఫరెన్స్ లతో నిండి ఉంది. పవర్-ప్యాక్డ్ డైలాగ్‌లు, అద్భుతమైన బీజీఎం, టాప్ క్లాస్ %ఎఖీశ%తో, 'కల్కి 2898 ట్రైలర్ ప్రేక్షకులు ఆడ్రినలిన్-ఫ్లూయిడ్ తో కూడిన సినిమాటిక్ జర్నీని హామీ ఇస్తుంది. ప్రతి అంశంలోనూ అద్భుతం అనిపిస్తూ, బెస్ట్ ఇంటర్ నేషనల్ సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందిస్తూ, మేకర్స్ ఎక్స్ ట్రార్డినరీ ట్రైలర్‌ను అందించారు. ట్రూ పాన్-ఇండియన్ మూవీ 'కల్కి 2898 భారతదేశంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను ఒకచోట చేర్చింది. బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్, టెక్నికల్, మ్యూజిక్, విజువల్స్ మైండ్స్ పని చేస్తున్న కల్కి వివిధ పరిశ్రమల నుండి దేశంలోని అత్యుత్తమ వ్యక్తులకు రిప్రజెంట్ చేస్తోంది.

నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం గొప్ప భాగ్యం: వైవిఎస్ చౌదరి

నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావును హీరోగా పరిచయం చేస్తున్న డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి- న్యూ టాలెంట్ రోర్స్ ఏ బ్యానర్‌పై సినిమాని నిర్మిస్తున్న యలమంచిలి గీత తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ని "న్యూ టాలెంట్ రోర్స్ ఏ" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. రమేష్ అత్తిలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నందమూరి తారక రామారావు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకొని, హీరోగా ఎదగడానికి కావాల్సిన స్కిల్స్ అన్నీ నేర్చుకున్నారు. తన అద్భుతమైన కెరీర్‌లో ఎందరో నటీనటులను పరిచయం చేసిన వైవిఎస్ చౌదరి తన కమ్‌బ్యాక్ మూవీతో నందమూరి తారక రామారావును లాంచ్ చేసే బాధ్యతను తీసుకున్నారు. డైరెక్టర్ వైవిఎస్ చౌదరికి నందమూరి హీరోలతో గొప్ప అనుబంధం వుంది. ఆయన హరికృష్ణ, బాలకృష్ణతో సినిమాలు చేశారు. ఇప్పుడు నందమూరి తారక రామారావుని పరిచయం చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఈ రోజు మీ అందరిముందు నిల్చోగలిగానంటే అది నా దైవంగా భావించే నందమూరి తారకరామారావు గారి దివ్య మోహన రూపం చలువ. ఆయన దివ్య మోహన రూపం నన్ను సినిమాల వైపు నడిపించింది.

జూన్ 14న "రాజధాని రౌడీ"

సంతోష్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై నిర్మాత సంతోష్ కుమార్ నిర్మాణంలో, సంచలన విజయం సాధించిన కెజియఫ్ ఫేమ్ యశ్ హీరోగా, షీనా హీరోయిన్ గా, కె.వి రాజు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం" రాజధాని రౌడీ". ఈ చిత్రం జూన్ 14న విడుదల కు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపానం బారినపడి, నలుగురు యువకులు తమ జీవితాల్ని ఎలా నాశనం చేసుకున్నారు అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం "రాజధాని రౌడీ". వినోదానికి, సందేశాన్ని జోడించి రూపొందిన చిత్రమిది. చెడు పరిణామాలను ఎత్తి చూపుతూ, ఆలోచన రేకెత్తించే ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ పోలీస్ ఆఫీస్ గా అద్భుతమైన నటన ప్రదర్శించారు. ముమైత్ ఖాన్ తన అందాలతో కనువిందుచేస్తారు. అర్జున్ జన్య అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇలాంటి మంచి చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా ఉంది. అత్యధిక థియేటర్లలో ఈనెల 14న విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులందరు ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

"తుఫాను హెచ్చరిక" ఫస్ట్ లుక్

శ్రీ పాద క్రియేషన్స్ పతాకం , పై అల్లు రామకృష్ణ మరియు సుహానా ముద్వారి హీరో హీరోయిన్ గా జగదీష్ కె కె దర్శకత్వంలో డాక్టర్ శ్రీనివాస్ కిషన్ అనాపు, డాక్టర్ రజనీకాంత్ ఎస్, సన్నీ బాన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం "తుఫాను హెచ్చరిక". ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఈరోజు విడుదల చేసారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు జగదీష్ కె కె మాట్లాడుతూ, "ఈరోజు మా 'తుఫాను హెచ్చరిక' మొదటి పోస్టర్ ను విడుదల చేస్తున్నాం. ఇది ఒక సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్. ఒక అందమైన హిల్ స్టేషన్ లో ఆహ్లాదంగా జీవించే ఒక అబ్బాయి జీవితంలోకి ఒక తుఫాను లాంటి విధ్వంసం జరిగితే, ఆ పరిస్థితులని ఎలా ఎదురుకున్నాడు మరియు ఎలా విజయం సాధించాడు అనేదే చిత్ర కథ. ఇలాంటి థ్రిల్లింగ్ సినిమాటిక్ విజన్ కి మా నటీనటులు మరియు టెక్నిషన్స్ ప్రాణం పోశారు. ఆ ఆర్టిస్ట్ అందరు అతి తక్కువ ఉష్ణోగ్రతలలో, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అద్భుతంగా నటించారు. లంబసింగి మరియు చింతపల్లి లాంటి అందమైన లొకేషన్స్ లో ప్రకృతి అందాల్లో సరైన విసువల్ కోసం ఏడాది కాలం ఓపికగా వేచి ఉంది సరైన అందాలను చిత్రీకరించాము.

సీతా కళ్యాణ వైభోగమే ను థియేటర్లో చూసి ఆదరించండి..

సుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ సినిమాను జూన్ 21న విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను బలగం నిర్మాత హర్షిత్ రెడ్డి విడుదల చేశారు. సోమవారం నాడు నిర్వహించిన ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ..లి 'ఓ మై ఫ్రెండ్ టైంలోనే సతీష్‌తో పరిచయం ఏర్పడింది. ఈ మూవీ ఐడియాను ఏడాదిన్నర క్రితమే చెప్పాడు. సుమన్ అనే కొత్త కుర్రాడు, యంగ్ టాలెంట్‌తో చేస్తున్నానని అన్నాడు. సుమన్ ఫస్ట్ ఫిల్మ్, సతీష్ రెండో చిత్రానికి ఆల్ ది బెస్ట్. నీరూస్ సంస్థకు ఆల్ ది బెస్ట్. రాచాల యుగంధర్‌కు ఆల్ ది బెస్ట్. జూన్ 21న ఈ చిత్రం రాబోతోంది. అందరూ థియేటర్లో చూడండి' అని అన్నారు. దర్శకుడు సతీష్ పరమవేద మాట్లాడుతూ..లి 'మా సినిమా పాటలు టీ-సీరిస్ ద్వారా రిలీజ్ అయ్యాయి. మా ట్రైలర్ అందరికీ నచ్చింది. హర్షిత్ రెడ్డి గారు బలగం సినిమాతో బలాన్ని ఇచ్చారు. హర్షిత్ రెడ్డి గారి కజిన్ సుమన్ తేజ్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు.

మోటివ్ ఫర్ మర్డర్ టీజర్

సస్పెన్స్, క్రైమ్, త్రిల్లర్ జానర్ సినిమాలకు ఇప్పుడు థియేటర్, ఓటీటీలో మంచి ఆదరణ లభిస్తోంది. దర్శక నిర్బాత మోహన్ వడ్లపట్ల మోటివ్ ఫర్ మర్డర్ అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు గారు టీజర్‌ను అమెరికాలో లాంచ్ చేశారు. టీజర్‌తో చిత్రంపై అందరిలోనూ అంచనాలను అమాంతం పెంచేశారు. సంబీత్ ఆచార్య, జో శర్మ జంటగా నటించిన మోటివ్ ఫర్ మర్డర్ టీజర్‌ను గమనిస్తుంటే హై స్టాండర్డ్ విజువల్స్‌తో, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో అందరినీ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. కాలిఫోర్నియా ఫ్రీమాంట్‌లో ఉన్న సినీలాంజ్ సినిమాస్ వెండితెరపై ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు విడుదలచేసి అభినందించారు.

'యుఫోరియా' చిత్రానికి సంగీత దర్శకుడిగా కాల భైరవ

కాల భైరవ.. భారతదేశానికి ఆస్కార్ సాధించి పెట్టిన 'నాటు నాటు ..' పాటను పాడి ఆస్కార్ వేదికను ఓ ఊపు ఊపారు. ఆయన ఓ వైపు సింగర్‌గా, మరో వైపు మ్యూజిక్ డైరెక్టర్‌గా రాణిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ యంగ్ మ్యూజికల్ సెన్సేషన్ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఆ క్రేజీ సినిమాయే 'యుఫోరియా'. వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించటంలో సెన్సేషనల్ డైరెక్టర్ గుణశేఖర్ డైరెక్షన్‌లో 'యుఫోరియా' అనే యూత్‌ఫుల్ సోషల్ డ్రామా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. 'యుఫోరి యా'కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కాలభైరవ టీమ్‌తో జాయిన్ అవుతున్నారంటూ ఓ స్పెషల్ వీడియో ద్వారా అనౌన్స్ చేసింది. గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మాతగా ఈ చిత్రం రూపొందనుంది. ఈసినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని టీమ్ తెలియజేసింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.